
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 297 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 13 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 297 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 13 September 2024 PAGES : 8 PRICE : 5/-




## ఏలేరు ఆధునికీకరణను జరగకపోవడం వల్లే ఇంతటి విపత్తు

- రైతులు అప్పులు చేసి పంట వేసి నష్టపోయారు
- ప్రతి ఎకరాకు 30వేల చొప్పున రైతు ఖర్చు పెట్టాడు
- కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు
- ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి

**అమరావతి**

వైసీపీ ప్రభుత్వాల వైఫల్యం కారణంగానే విజయవాడకు వరదలు వచ్చాయని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. బుడమేరు వాగు గురించి అటు జగన్, ఇటు చంద్రబాబు ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారని విమర్శించారు. ఏలేరు వరదతో వందల ఎకరాల్లో నష్టం జరిగిందని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... ఏలేరు ఆధునికరణ జరగకపోవడం, పూడిక తియ్యకపోవడం వల్లే ఇంతటి విపత్తు ఏర్పడిందన్నారు. రైతులు అప్పులు చేసి పంట వేసి నష్టపోయారన్నారు. ప్రతి ఎకరాకు - మిగతా3లో

# రైతుల భాగస్వామ్యంతో ఎంఎస్ఎంఈ పార్కులు

- గ్రామాల్లో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఏర్పాటుకు ప్రోత్సాహం
- ఉద్యాన, ఆక్వా పంటల ఫుడ్ ప్రాసెసింగ్‌కు సహకారం
- ఆహార శుద్ధి ద్వారా వ్యవసాయ ఉత్పత్తులకు విలువ పెంపు
- ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష




**అమరావతి**

రైతుల భాగస్వామ్యంతో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు కసరత్తు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ, ఆహార శుద్ధిపై పరిశ్రమల శాఖపై సచివాలయంలో గురువారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ శాఖల్లో ఉన్న పరిస్థితులపై సమీక్ష జరిపి, అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఉపాధి కల్పనలో కీలకమైన ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చి.. వాటికి చేయూతను ఇస్తుందని సీఎం అన్నారు. ప్రభుత్వం నుంచి తగు ప్రోత్సాహం అందిస్తే ఈ రంగం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చని తెలిపారు. అనేక సవాళ్లతో దెబ్బతిన్న ఈ రంగాన్ని సరికొత్త విధానాల ద్వారా మళ్లీ గాడిన పెడతామని సూచించారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఎంఎస్ఎంఈ పార్కులను త్వరతిగతిన పూర్తి చేసి, సౌకర్యాలు కల్పించి పరిశ్రమల ఏర్పాటును వేగవంతం చేస్తామన్నారు. ఆయా ప్రాంతాల్లో రైతుల భాగస్వామ్యంతో వారే ఎంఎస్ఎంఈ - మిగతా3లో

## వివాదానికి పరిష్కారం లభిస్తేనే సంబంధాలు మెరుగుపడతాయి

- భారత్-చైనా సంబంధాలపై విదేశాంగ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు
- బలగాల ఉపసంహరణకు సంబంధించిన సమస్యలు 75 శాతం పూర్తయ్యాయని వ్యాఖ్య
- సరిహద్దుల్లో చైనా సైనికీకరణ పెరుగుతుండడమే అతిపెద్ద సవాలన్న జైశంకర్
- జెనీవాలో జరిగిన 'జెనీవా సెంటర్ ఫర్ సెక్యూరిటీ పాలసీ'లో మాట్లాడిన విదేశాంగ మంత్రి




## ఇంకెంతకాలం కళ్లు మూసుకుని ఉంటారు?

- బీజేపీపై రాహుల్ మండిపాటు
- "ట్రైనీ ఆర్మీ అధికారులపై దాడి, వారి స్నేహితురాలిపై అత్యాచారం సమాజాన్ని సిగ్గుపడేలా చేసింది
- బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో శాంతిభద్రలు కరవయ్యాయి
- మహిళలపై రోజురోజుకు పెరుగుతోన్న నేరాలపట్ల బీజేపీ ప్రదర్శిస్తోన్న ప్రతికూల వైఖరి ఆందోళన కలిగిస్తోంది



# వైసీపీకి భారీ షాక్



- వైసీపీలో ఉండలేమంటున్న నాయకులు.. అధ్యక్షుడి వైఖరిపై అసంతృప్తి
- మాజీ మంత్రులు చాలామంది ఇప్పటికే వైసీపీకి గుడ్‌బై చెప్పేశారు
- మరికొంతమంది మాజీ మంత్రులు పార్టీని వీడేందుకు సిద్ధంగా ఉన్నారట
- ఎన్నికల్లో ఓటమి తర్వాత జగన్‌పై ప్రజల్లో సానుభూతి లేదని
- ఆయన వ్యవహారశైలి కారణంగా ప్రజల్లో మరింత వ్యతిరేకత పెరుగుతుందట.

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ సమీకరణలు రోజురోజుకు మారిపోతున్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాల ముందు వరకు జగన్‌కు జై కొట్టిన నాయకులు.. ప్రస్తుతం జగన్ పార్టీలో మేం ఉండలేమంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. అధ్యక్షుడి వైఖరి కారణంగా స్థానికంగా కొందరు పార్టీ శ్రేణులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొంతమంది నాయకులు పార్టీలో ఉన్నా.. అంతిముట్టనట్లు వ్యహరిస్తున్నారట. ఎన్నికల తర్వాత జగన్ వైఖరిలో ఏ మాత్రం మార్పులేకపోవడంతో వైసీపీలో ఉంటే తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదని భావిస్తున్న నాయకులు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో పార్టీ మారదామనే ఆలోచనలో కొందరు నాయకులు ఉన్నారట. ప్రజల్లో వైసీపీపై రోజురోజుకు అభిమానం తగ్గి.. వ్యతిరేకత పెరుగుతోందని.. ఈసమయంలో పార్టీలో ఉంటే రానున్న రోజుల్లో రాజకీయ భవిష్యత్తు ఉండదనే ఆలోచనతోనే వైసీపీని వీడాలనే నిర్ణయానికి కొందరు నేతలు వచ్చినట్లు తెలుస్తోంది. జగన్‌తో సన్నిహితంగా ఉన్న నాయకులు సైతం ప్రస్తుతం ఆ పార్టీలో ఉండేందుకు ఇష్టపడటం లేదట. అధికారంలో ఉన్న ఐదేళ్లు పార్టీ నాయకులను అసలు - మిగతా3లో



## సీఎం చంద్రబాబుకు లేఖ రాసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- కూటమి ప్రభుత్వం వచ్చాక పవన్ కు విజయవాడలో క్యాంపు కార్యాలయం
- అయితే మంగళగిరి నివాసం నుంచే కార్యకలాపాలు సాగించాలని పవన్ నిర్ణయం
- విజయవాడ క్యాంపు కార్యాలయ భవనాన్ని, ఫర్నిచర్ ను వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి

### బోట్లు తొలగింపులో అనుభవం ఉన్న
## అబ్బులును తీసుకొస్తున్నాం

- బోట్స్ కెపాసిటీ 120 టన్నులు కంటే ఎక్కువ ఉన్న కారణంగా లిఫ్ట్ చేయడం కష్టంగా మారింది
- కట్ చేస్తే 50% వెయిట్ తగ్గుతుందని.. అప్పుడు బోటు పైకి లాగవచ్చు
- లోకల్‌గా ఉన్న బోట్స్‌ను కూడా ఉపయోగించి బోట్స్‌ను తొలగింపు కార్యక్రమం చేపడతాం
- మంత్రి నిమ్మల రామానాయుడు



**ఎన్టీఆర్ జిల్లా**

ప్రకాశం బ్యారేజ్ వద్ద బోట్ల తొలగింపు ప్రక్రియ రెండు రోజుల నుంచి కొనసాగుతోందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. బోట్స్ కెపాసిటీ 120 టన్నులు కంటే ఎక్కువ ఉన్న కారణంగా లిఫ్ట్ చేయడం కష్టంగా మారిందన్నారు. కట్ చేస్తే 50% వెయిట్ తగ్గుతుందని.. అప్పుడు బోటు పైకి లాగవచ్చున్నారు. బోట్లకు మూడు లేయర్స్ ఉన్న కారణంగా కట్ చేయడం చాలా ఇబ్బందిగా మారిందన్నారు. కాకినాడ నుంచి బోట్లు తొలగింపులో అనుభవం ఉన్న అబ్బులుని తీసుకొస్తున్నామని తెలిపారు. సాయంత్రం నుంచి ఆయన కూడా తనదైన మార్గంలో బోట్లు తొలగింపు ప్రక్రియను ప్రారంభిస్తామని చెప్పారు. లోకల్‌గా ఉన్న బోట్స్‌ను కూడా ఉపయోగించి బోట్స్‌ను తొలగింపు కార్యక్రమం చేపడతామన్నారు. సాయంత్రానికి ఒక బోటు తొలగింపుపై ఒక స్పష్టత వచ్చిందని.. ఇప్పుడు కొట్టుకొచ్చిన బోట్స్ గతంలో కొట్టుకొచ్చిన బోటు కంటే రెండింతలు ఎక్కువగా ఉందని తెలిపారు. స్కూబా డైవర్స్ - మిగతా3లో



## ఎంఎస్ఎంఈల ఏర్పాటుపై సీఎం దిశానిర్దేశం చేశారు

- రాష్ట్రంలో ఎంఎస్ఎంఈ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు
- డ్వాక్రా గ్రూపులు ఎంఎస్ఎంఈలు స్థాపించేలా ప్రోత్సాహం
- ర్యాంప్ పథకం కింద కేంద్రం రూ.100 కోట్లు ఇచ్చిందన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

# రైతుల భాగస్వామ్యంతో ఎంఎస్ఎంఈ పార్కులు

-మొదటిపేజీ తరువాయి

పార్కులు ఏర్పాటు చేసుకునే అంశంపై కసరత్తు చేయాలని సీఎం ఆదేశించారు. భూములు కలిగిన రైతులు, ప్రైవేటు భాగస్వామ్యంతో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం పార్కులు ఏర్పాటుచేసుకునే విధానాన్ని అమల్లోకి తేవాలని సూచించారు. రాజధానిలో ఎలాగైతే రైతు భాగస్వామ్యంతో వారికి లబ్ది చేకూర్చామో.. అదే తరహా విధానాన్ని ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటులోనూ అవలంభించాలన్నారు. పూణె వంటి చోట్ల ఇలాంటి విధానం అమల్లో ఉందని అధికారులు చెప్పగా.. అలాంటి విధానాలను పరిశీలించి రాష్ట్రంలో మెరుగ్గా అమలు చేయాలని సూచించారు. పరిశ్రమల ఏర్పాటులో అర్థం లేని నిబంధనలు తొలగించాలని, సులభంగా అనుమతులు ఇవ్వాలని అదేశించారు. నిర్ధేశించిన సమయంలో పరిశ్రమల ఏర్పాటుకు ఏ అధికారి అయినా, విభాగం అయినా అనుమతి ఇవ్వకపోతే, ఆటోమేటిక్ గా అనుమతులు పొందే విధానాన్ని అమల్లోకి తేవాలన్నారు. ప్యాకింగ్, డిజిటల్ కామర్స్, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తే, చిన్న పరిశ్రమల ఉత్పత్తులకు డిమాండ్ లభిస్తుందని చెప్పారు. డ్వాక్రా సంఘాల వంటి వాటిని ఎంఎస్ఎంఈలతో అనుసంధానం చేసి, వారిని



ప్రోత్సహించాలని అన్నారు. ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న పరిశ్రమల ఇన్సెంటివ్ లను ఇవ్వాల్సిన అవసరం ఉందని, దానిపై కసరత్తు చేయాలని అధికారులకు సూచించారు. సాంకేతికత ద్వారా ఉత్పత్తి సామర్థ్యం పెంచేలా అధికారులు కార్యచరణ అమలు చేయాలన్నారు. ఆటోనగర్లను మోడ్రనైజేషన్ చేయాలని, ఎలక్ట్రిక్ వాహనాలకు సర్వీస్ అందించే విధంగా నైపుణ్యం పెంచాలని అన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఏడు క్లష్టర్లను పూర్తి చెయ్యాలన్నారు. ఎంఎస్ఎంఈకి క్రెడిట్ గ్యారెంటీకి రూ. 100 కోట్లు కేటాయిస్తామని తెలిపారు. విశ్వకర్మవంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా వ్యాపారులకు రుణాలు, ప్రోత్సాహకాలు, ట్రైనింగ్ అందేలా చూడాలని అన్నారు.

**ఆహార శుద్ధి పరిశ్రమకు రాష్ట్రంలో అపార అవకాశాలు**

ఫుడ్ ప్రాసెసింగ్ కు రాష్ట్రంలో అపార అవకాశాలు, అనువైన పరిస్థితులు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. హార్టికల్చర్, ఆక్వా కల్చర్ ఉత్తత్తులకు ఆహార శుద్ధి పరిశ్రమ ద్వారా ఆదాయాలు పెరుగుతాయని తెలిపారు. రైతులు తాము పండించే పంటలకు వాళ్లే వాల్యూ ఎడిషన్ ఇచ్చుకునే పరిస్థితి కల్పించే విధంగా పాలసీ తీసుకురావాలని అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని, వాటిని ప్రోత్సహించాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో పండే టమాటా, మామిడి, మిరప, పసుపు, ఆక్వా ఉత్పత్తులకు అక్కడే ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తే రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ఎంఎస్ఎంఈలతో అనుసంధానం చేసి గ్రామాల్లో ప్రోత్సాహం ఇచ్చే విధంగా విధానాలు తీసుకురావాలని సీఎం అధికారులకు సూచించారు. సమీక్షలో మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

# మేయర్‌ను గద్దె దింపేలా కోటంరెడ్డి స్కెచ్?

**నెల్లూరు :** హాట్ పాలిటిక్స్‌కు వేదికైన నెల్లూరులో మరోసారి రాజకీయం రసవత్తరంగా మారుతోంది. అసెంబ్లీ ఎన్నికల వరకు ఫ్యాన్ పార్టీకి తిరుగులేని జిల్లాగా చెప్పే నెల్లూరులో సీన్ ఒక్కసారిగా రివర్స్ అయింది. సైకిల్ స్పీడ్ పెరగడంతోపాటు వైసీపీ అడ్రస్ గల్లంతు చేసేలా అడుగులు వేస్తోంది. ముఖ్యంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి దూకుడుతో కార్పొరేషన్‌పై టీడీపీ జెండా ఎగరేసేలా రంగం సిద్ధమవుతోందంటున్నారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో రెండు నియోజకవర్గాలు ఉండగా మొత్తం 56 డివిజన్లు ఉన్నాయి. సిటీ, రూరల్ నియోజకవర్గాల నుంచి టీడీపీ సభ్యులే ఎమ్మెల్యేలుగా ఉండగా, 56 డివిజన్లలో ప్రస్తుతం 29 మంది టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వాస్తవానికి సిటీలో 56 డివిజన్లను వైసీపీ క్లీన్ స్వీప్ చేయగా, అసెంబ్లీ ఎన్నికల ముందు.. ఆ తర్వాత టీడీపీలోకి భారీగా వలస వచ్చారు కార్పొరేటర్లు. డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌తోపాటు మెజార్టీ కార్పొరేటర్లు టీడీపీలో చేరినా మేయర్ మాత్రం వైసీపీలో ఉండటంతో సాంకేతికంగా ఈ కార్పొరేషన్ ప్రస్తుతానికి వైసీపీ ఖాతాలో ఉన్నట్లు చెబుతున్నారు. నెల్లూరులో హవా చూపుతున్న టీడీపీ? కార్పొరేషన్ నుంచి వైసీపీని ఖాళీ చేయాలని కొద్ది రోజులుగా పావులు కదుపుతోంది. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కనుసన్నల్లో మొత్తం స్కెచ్ సిద్ధమవుతోన్నట్లు చెబుతున్నారు. ప్రస్తుత మేయర్ స్రవంతి గతంలో కోటంరెడ్డికి ముఖ్య అనుచరురాలు. ఎన్నికల ముందు కోటంరెడ్డి వైసీపీకి రాజీనామా చేయగా, ఆయన వెంటే మేయర్ స్రవంతి కూడా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కానీ, ఎన్నికల ముందు వైసీపీ



నేత ఆదాల ప్రభాకర్‌రెడ్డి చొరవతో మళ్లీ సొంతగూటికి వెళ్లిపోయారు. ఇక ఎన్నికల సమయంలో మేయర్ స్రవంతి భర్త జయవర్ధన్ ఎమ్మెల్యే కోటంరెడ్డిపై మాటల తూటాలు పేల్చారు. దీంతో ఎన్నికల అనంతరం మేయర్‌ను గద్దె దింపేలా కోటంరెడ్డి స్కెచ్ రెడీ చేశారు. ఇదే సమయంలో ఫోర్జరీ సంతకాల కేసులో మేయర్ భర్త జయవర్ధన్ అడ్డంగా దొరికిపోవడంతో కోటంరెడ్డికి సరైన అస్త్రం దొరికినట్లైంది. దీంతో కార్పొరేషన్‌ను కైవసం చేసుకునే దిశగా వేగంగా పావులు కదుపుతున్నారు కోటంరెడ్డి.స్థానిక సంస్థల చట్టం ప్రకారం మేయర్ రాజీనామా చేస్తే కొత్తగా ఎన్నిక నిర్వహించవచ్చు. కానీ, అవిశ్వాసం పెట్టి మేయర్‌ను దింపేయాలంటే నాలుగేళ్లు వేచిచూడాలి. కార్పొరేషన్‌కు ఎన్నిక జరిగి మూడేళ్లు కావడంతో ఇంకా ఏడాది వేచిచూడక తప్పని పరిస్థితి. దీంతో ఎమ్మెల్యే కోటంరెడ్డి ప్లాన్ బీ అమలు చేయలని ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఫోర్జరీ సంతకాల కేసులో మేయర్ భర్త దొరికిపోవడంతో మేయర్‌తో రాజీనామా చేయించాలని.. లేదంటే సెలవుపై పంపాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇది కుదరని పక్షంలో అవిశ్వాసం గడువును మూడేళ్లకు తగ్గించేలా ప్రత్యేక జీవో జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు సమాచారంమున్సిపల్ మంత్రిగా నెల్లూరుకే చెందిన నారాయణ ఉండటంతో తను అనుకున్నది సాధిస్తానని అంటున్నారట కోటంరెడ్డి. ఇక తన చుట్టూ ఉచ్చు బిగిస్తుండటంతో మేయర్ కూడా కోటంరెడ్డిని ప్రసన్నం చేసుకోడానికి చూస్తున్నారని అంటున్నారు. తనకు కోటంరెడ్డి తండ్రి లాంటి వారని చెబుతున్న మేయర్.. పిల్లలు తప్పు చేస్తే పెద్దలు క్షమించరా? అంటూ సెంటిమెంట్ పండిస్తున్నారు. ఐతే ఎన్నికల సమయంలో తనను మోసం చేశారనే ఆగ్రహంతో రగిలిపోతున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి మేయర్‌ను తప్పించి ఆ స్థానంలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌కు పూర్తి బాధ్యతలు అప్పగించాలని చూస్తున్నారని అంటున్నారు. మొత్తానికి కోటంరెడ్డి మార్కు రాజకీయంతో నెల్లూరులో మేయర్‌కు పదవీ గండం తప్పేలా లేదని టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే ఫోర్జరీ కేసులో భర్త అరెస్టు అయి జైలుకు వెళ్లడంతో మేయర్ స్రవంతి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. అటు వైసీపీ నేతల వద్దకు వెళ్లలేక.. తన రాజకీయ గురువు కోటంరెడ్డి ఆగ్రహాన్ని చల్లార్చలేక మల్లాగుల్లాలు పడుతున్నారు మేయర్. ఏదిఏమైనా సరే కోటంరెడ్డి వ్యూహంతో నెల్లూరు కార్పొరేషన్ కొద్దిరోజుల్లో టీడీపీ అకౌంట్‌లో చేరడం ఖాయమని అంటున్నారు.

# టీడీపీ గూటికి శిద్దా...

**ఒంగోలు :** శిద్దా రాఘవరావు. మాజీ మంత్రి.. ప్రకాశం జిల్లాకు చెందిన బడా గ్రానైట్ వ్యాపారవేత్త. గత కొంత కాలంగా అధికార టీడీపీ లో చేరేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ అటు వైపు నుంచి సానుకూల స్పందన రాలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబును కలుద్దామని ప్రయత్నించినా కూడా కుదర్లేదు. అయితే ఇటీవల వరద బాధితులను అదుకునేందుకు శిద్దా రాఘవరావు ముందుకు వచ్చారు. సీఎం రిలీఫ్ ఫండ్ కు రూ. 50 లక్షలు విరాళాన్ని ప్రకటించారు. సీఎంఆర్ఎఫ్ విరాళం పేరుతో చంద్రబాబును కలిసి శిద్దా.. అదే మంచి సమయమని భావించి తన మనసులో ఉన్న మాట బయటపెట్టేశారట. శిద్దాపై బాబుకు సైతం ఎటువంటి వ్యతిరేకత లేకపోవడంతో.. టీడీపీలో చేరేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఇన్‌సైడ్ టాక్ నడుస్తోంది. శిద్దా రాఘవరావు త్వరలోనే టీడీపీ గూటికి చేరబోతున్నారని వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. గ్రానైట్ వ్యాపారిగా స్థిరపడిన శిద్దా రాఘవరావు రాజకీయ ప్రస్థానం టీడీపీలోనే మొదలైంది. 1999లో టీడీపీలో చేరి వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన.. 2007లో అదే పార్టీ తరపున ఎమ్మెల్సీగా ఎంపికయ్యారు. అందరినీ కలుపుకొనిపోతూ అజాతశత్రువు గా పేరు తెచ్చుకున్న శిద్దా.. 2014 సార్వత్రిక ఎన్నికల్లో ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం నుంచి తొలిసారి శాసనసభ్యునిగా ఎన్నిక అవ్వడమే కాకుండా చంద్రబాబు మంత్రిమండలిలో చోటు దక్కించుకోగలిగారు. శిద్దా రాఘవరావు కుటుంబానికి చీమకుర్తి మండలం బూదవాడ గ్రామంలో గ్రానైట్ క్వారీలతో పాటు ఫ్యాక్టరీలు ఉన్నాయి. తెలుగుదేశం పార్టీలో గతంలో అధికారం ఉన్నప్పుడు కీలకంగా వ్యవహించిన శిద్దా రాఘవరావు ఒకదశలో పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు అత్యంత విశ్వాస పాత్రుడిగా వ్యవహరించారు. 2014కి ముందు పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కూడా చంద్రబాబు వెంటే ఉన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో అనూహ్యంగా శిద్దా రాఘవరావు అసెంబ్లీకి బదులుగా ఒంగోలు పార్లమెంట్ నుంచి పోటీ చేశారు. ప్రత్యర్ధి అయిన మాగుంట శ్రీనివాసులురెడ్డి చెతిలో ఒడిపోయారు. 2019లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం టీడీపీ నేతల వ్యాపారాలను టార్గెట్ చేసింది .. అందులో భాగంగా శిద్దా రాఘవరావు గ్రానెట్ క్వారీలపై పోకస్ పెట్టింది. ఆ క్వారీల్లో అక్రమాలు జరిగాయంటూ 400 కోట్ల రూపాయలకు పైగా ప్రభుత్వం ఫైన్ విధించింది. దాంతో క్వారీలు ముతపడే స్థితికి రావడంతో ఆయన ఆర్థిక లావదేవీలు ఒక్కసారిగా



స్తంభించాయి. ఇక చేసేదేమీ లేక తప్పని పరిస్థితిలలో ఆయన వైసీపీ కండువ కప్పుకున్నారు. మొన్నటి ఎన్నికల్లో సిద్దా దర్శి వైసీపీ టికెట్ ఆశించినప్పటికీ జగన్ నిరాకరించారు. అప్పటి నుంచే ఆయన ఆ పార్టీ కార్యకలాపాలకు దూరమయ్యారు. ఆ క్రమంలో వైసీపీ ఘోర పరాజయం తర్వాత ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఎన్నికల ముందు ఆయన దర్శి టీడీపీ టికెట్ కోసం విఫలయత్నం చేశారంటారు. అప్పటి నుంచి టీడీపీలో చేరడానికి విశ్వ ప్రయాత్నాలు చెస్తున్నా ఫలించలేదు. చంద్రబాబు నుంచి పాజిటివ్ సిగ్నల్స్ రాకపోవడంతో శిద్దా పొలిటికల్ కెరీర్ సందిగ్ధంలో పడ్డట్లు కనిపించింది. టీడీపీలో శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, ఎమ్మెల్సీ, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా పలు కీలక పదవులు నిర్వహించిన శిద్దాకు చంద్రబాబు సముచిత ఇచ్చారు. 2014 ఎన్నికల్లో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ మంత్రిని చేశారు. నెల్లూరు జిల్లా ఇంచార్జ్ మంత్రిగా కూడా బాధ్యతలు కట్టబెట్టారు. అంత ప్రయారిటీ ఇస్తే కష్ట సమయంలో పార్టీకి కార్యకర్తలకు అండగా ఉండకుండా వైసీపీలోకి వెళ్ళటంపై బాబు అగ్రహం వ్యక్తం చేశారంటారు. ఆ కోపంతో వైసీపీకి రాజీనామా చేశాక ఆయనకు సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వలేదంట. ఇన్ని రోజులకు సీఎం సహాయనిధికి విరాళం రూపంలో ఆయన చంద్రబాబును కలవగలిగారు. సీఎం రిలీఫ్ ఫండ్ కు రూ. 50 లక్షలు విరాళాన్ని సిఎం చంద్రబాబుకి అందించారు. ఆ కాస్త టైంలోనే కాగల కార్యం చక్కబెట్టేశారంట. సార్ తప్పుయింది.. సారీ.. అన్న ఒక డైలాగ్‌తో శిద్దాకు చంద్రబాబు ఆశీస్సులు లభించాయని ఆయన సన్నిహితులు చెప్తున్నారు. టీడీపీలో చేరడానికి చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని శిద్దా అనచరులు తెగ సంబరాలు చేసుకుంటున్నారు. శిద్దా టీడీపీలో రీఎంట్రీకి సంబంధించి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కీరోల్ పోషించారంట. మొత్తానికి మంచి మూహూర్తం చూసుకుని శిద్దా పసుపు కండువా కప్పుకోవడం ఖాయమైందంటున్నారు. సిద్దా రాఘవరావు వైసీపీలో చేరాక దర్శి టీడీపీకి పెద్ద దిక్కు లేకుండా పోయింది. మొన్నటి ఎన్నికల్లో చివరి నిముషంలో వరకు అక్కడ కేండెట్ ఎవరో చంద్రబాబు నిర్ణయించలేకపోయారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఆఖరికి పక్క జిల్లా నరసరావుపేట నుంచి ప్రస్తుత మంత్రి గొట్టిపాటి రవి సోదరి గొట్టిపాటి లక్ష్మిని ఇంపోర్ట్ చేసుకోవాల్సి వచ్చింది. అయినా దర్శిలో టీడీపీ స్వల్ప తేడాతో ఓటమి పాలైంది.. ఈ పరిస్థితికి కారణమైన శిద్దాపై దర్శి తమ్ముళ్లు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఆయన తిరిగి పార్టీలోకి వస్తున్నారన్న ప్రచారంతో వారు మరింత రగిలిపోతున్నారు. మరి దర్శిలో పరిస్థితులను శిద్దా ఎలా చక్క దిద్దుకుంటారో చూడాలి.

## వైసీపీకి భారీ షాక్

-మొదటిపేజీ తరువాయి

పట్టించుకోలేదని.. జగన్ ఏకపక్ష విధానాల కారణంగానే పార్టీ తీవ్రంగా నష్టపోయిందని కొందరు నాయకులు బహిరంగంగానే చెబుతున్నారు.

**అధ్యక్షుడి వైఖరిపై..**

వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డిపై ఆ పార్టీ నాయకులు విశ్వాసం కోల్పోయినట్లు తెలుస్తోంది. వైసీపీ అధ్యక్షుడు ఓటమి తర్వాత ప్రజాక్షేత్రంలో పెదగ్గా కనిపించడం లేదు. సగం రోజులు బెంగళూరులో ఉంటే మరో సగం రోజులు తాడేపల్లిలో ఉంటున్నారు. రాష్ట్రానికి వచ్చినప్పుడు కొందరు నాయకులను తాడేపల్లి పిలిపించుకుని సమావేశమైనట్లు ప్రచారం చేసుకుంటున్నారని సొంత పార్టీ నేతలే విమర్శిస్తున్నారు. కొన్నిచోట్ల కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకోకపోవడం, గ్రామ, పట్టణ స్థాయి కేడర్‌ను పట్టించుకునే నాధుడే కరువయ్యారట. ఇలాగే కొనసాగితే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ ఎలాంటి ప్రభావం చూపించబోదని పార్టీలో అంతర్గతంగా చర్చించుకుంటున్నారు. మరోవైపు మూడు నెలలు కాకముందే కొత్త ప్రభుత్వంపై రాజకీయ విమర్శలు చేయడం జగన్‌కు ప్రజల్లో మైనస్‌గా మారుతుందనే చర్చ జరుగుతోంది.

**వైసీపీకి గుడ్‌బై..**

మాజీ మంత్రులు చాలామంది ఇప్పటికే వైసీపీకి గుడ్‌బై చెప్పేశారు. మరికొంతమంది మాజీ మంత్రులు పార్టీని వీడేందుకు సిద్ధంగా ఉన్నారట. ఎన్నికల్లో ఓటమి తర్వాత జగన్‌పై ప్రజల్లో సానుభూతి లేదని, ఆయన వ్యవహారశైలి కారణంగా ప్రజల్లో మరింత వ్యతిరేకత పెరుగుతుందట. ఈ సమయంలో పార్టీలో ఉండటంకంటే వేరే దారి చూసుకోవడమే బెటర్ అనే అభిప్రాయంలో చాలామంది నాయకులు ఉన్నట్లు తెలుస్తోంది. జగన్‌కు బంధువైన బాలినేని శ్రీనివాస రెడ్డి సైతం వైసీపీకి గుడ్‌బై చెబుతారనే ప్రచారం జరుగుతోంది.

## సీఎం చంద్రబాబుకు లేఖ రాసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు నేడు లేఖ రాశారు. మంగళగిరిలోని తన నివాసాన్ని ఇకపై క్యాంపు కార్యాలయంగానూ ఉపయోగించుకుంటానని వెల్లడించారు. అందుకే, విజయవాడలో కేటాయించిన క్యాంపు కార్యాలయాన్ని, ఫర్నిచర్, ఇతర సామగ్రి సహా వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని పవన్ తన లేఖలో పేర్కొన్నారు. విజయవాడలో ఎంతో విశాలమైన క్యాంపు కార్యాలయాన్ని తనకు కేటాయించడం పట్ల చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే, ఇకపై మంగళగిరిలోని నివాసం నుంచే కార్యకలాపాలు కొనసాగించాలని నిర్ణయించుకున్నందున, విజయవాడ క్యాంపు కార్యాలయాన్ని ప్రభుత్వానికి తిరిగి అప్పగిస్తున్నానని జనసేనాని వివరణ ఇచ్చారు.

## బోట్లు తొలగింపులో అనుభవం ఉన్న అబ్బులును తీసుకొస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి


24 గంటలు కష్టపడి అండర్ వాటర్‌లో కటింగ్ చేస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. కాగా... ప్రకాశం బ్యారేజీ వద్ద ఇరుక్కుపోయిన బోట్ల తొలగింపునకు జలవనరుల శాఖ అధికారులు అండర్ వాటర్ ఆపరేషన్ ప్రక్రియ మూడు రోజులుగా కొనసాగుతోంది. అండర్ వాటర్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. 12 అడుగుల నీటి లోపలకు వెళ్లి పడవలను స్కూబా టీం కత్తిరిస్తోంది. ఒక్కొక్క పడవ 40 టన్నుల బరువు ఉండడంతో కట్ చేసేందుకు సిబ్బంది నానా తంటాలు పడుతున్నారు. ఈ రోజు సాయంత్రానికి పొడవైన ముక్కలు ముక్కలుగా చేసి పైకి తీసే అవకాశం ఉంది. ఈ బోట్ల తొలగింపునకు ముందే ఇంజనీర్లు నాలుగు ప్లాన్లను రూపొందించుకున్నారు. అందులో మొదటి ప్లాన్ అయిన.. క్రేన్ల సాయంతో పైకి తీసే ప్రయత్నం విఫలమైంది. దీంతో తదుపరి చర్యలపై సమాలోచన చేశారు. చివరికి నాలుగో ప్లాన్‌గా ఉన్న అండర్ వాటర్ ఆపరేషన్ మేలు అనే నిర్ణయానికి వచ్చారు. ఈ ప్లాన్ అమలుకు గానను.. విశాఖపట్నం నుంచి సీ లయన్ ఆఫ్‌షోర్ డైవింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నుంచి నిపుణులను రప్పించారు. కంపెనీ ప్రతినిధి సూర్య అక్షిత్ ఆధ్వర్యంలో ఎనిమిది మంది డైవర్లు బుధవారం ప్రకాశం బ్యారేజీ వద్దకు చేరుకుని బోట్ల తొలగింపునకు శ్రీకారం చుట్టారు. వాస్తవానికి బెకమ్ కంపెనీకి సంబంధించిన ప్రాజెక్టు వర్కులను సీ లయన్ చేస్తుంటుంది కాబట్టి అండర్ వాటర్ ఆపరేషన్‌ను ఈ రెండు సంస్థలు సంయుక్తంగా చేపట్టాయి. ఈ సంస్థ నుంచి వచ్చిన నిపుణులు ముందుగా బోట్ల వద్ద సర్వే చేశారు. అనంతరం ఇద్దరు డైవర్లు ఆక్సిజన్ సిలిండర్లతో నీళ్లలోకి దిగి బోట్ల కింది భాగంలో పరిస్థితిని అంచనా వేశారు. బ్యారేజీ 67వ నంబరు గేటు దగ్గర రెండు బోట్లు పైకి కనిపిస్తున్నాయి. ఈ రెండింటికీ అడుగు భాగాన మరో బోటు ఉందని సీ లయన్ డైవర్లు గుర్తించారు. డైవర్లు.. నీళ్లలో 10 నుంచి 12 అడుగుల లోతుకి వెళ్లడంతో బోటును గుర్తించారు. అనంతరం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నీళ్లలో సర్వే చేసి ఆపై ఆపరేషన్ మొదలు పెట్టారు. ఒక్కో బోటు కటింగ్ పూర్తికావడానికి కనీసం రెండు రోజుల సమయం పడుతుందని భావిస్తున్నారు.

## ఏలేరు ఆధునికీకరణను జరగకపోవడం వల్లే ఇంతటి విపత్తు

-మొదటిపేజీ తరువాయి

30వేల చొప్పున రైతు ఖర్చు పెట్టాడని తెలిపారు. కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయంలో ఏలేరు ఆధునీకరణకు నిధులు కేటాయించి శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. ఆ తర్వాత వచ్చిన ప్రభు త్వాలు ఏలేరు ఆధునీకరణను విస్మరించాయని విమర్శించారు. జగన్ ఏలేరు ఆధునికరణను చేయకపోవడం వల్లే రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 25 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జలయజ్ఞం పేరిట 42 ప్రాజెక్టులను చేపట్టగా నేటికి 32 పనులు పెండింగ్‌లోనే ఉన్నాయని అన్నారు. వైఎస్సార్ తనయుడు వైఎస్ జగన్ ఐదేళ్లపాటు అధికారంలో ఉన్నా వాటిని పట్టించుకోలేదని, కనీసం ప్రాజెక్టుల నిర్వహణను గాలికొదిలేశారని ఆరోపించారు. ఏలేరు ఆధునికరణ జరగకపోవడం, పూడిక తియ్యకపోవడం వల్లే ఇంతటి విపత్తు ఏర్పడిందన్నారు. రైతులు అప్పులు చేసి పంట వేసి కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. జగన్ ఏలేరు ఆధునికరణను చేయకపోవడం వల్లే రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ. 10 వేల బదులు రూ. 25 వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఎంఎస్ఎంఈల ఏర్పాటుపై సీఎం దిశానిర్దేశం చేశారు



ఏపీ చిన్న తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఇవాళ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎంఎస్ఎంఈల ఏర్పాటుపై, విధాన రూపకల్పనపై సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారని వెల్లడించారు. ఎంఎస్ఎంఈ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుకు సీఎం సూచనలు చేశారని తెలిపారు. డ్వాక్రా గ్రూపులు ఎంఎస్ఎంఈలు స్థాపించేలా ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు. కామన్ ఫెసిలిటీ సెంటర్ల ద్వారా ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహం అందిస్తామని మంత్రి శ్రీనివాస్ వెల్లడించారు. కొత్త జిల్లాల్లో డీఐసీలను పునరుద్ధరించనున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో 50 ఎంఎస్ఎంఈ పార్కులు అభివృద్ధి చేస్తామని వివరించారు. మార్కెట్ అవసరాల మేరకు స్కిల్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. ర్యాంప్ పథకం ద్వారా చిన్న తరహా పరిశ్రమలకు చేయూత ఇస్తామని, ర్యాంప్ పథకం కింద కేంద్రం రూ.100 కోట్లు ఇచ్చిందని వెల్లడించారు. ఎంఎస్ఎంఈలకు పెండింగ్ ప్రోత్సాహకాలు చెల్లిస్తామని స్పష్టం చేశారు. ఇక, నూతన ఎంఎస్ఎంఈ విధానంపై అధ్యయనం చేయాల్సి ఉందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. క్రెడిట్ గ్యారంటీ పథకాన్ని వినియోగించుకునేలా ప్రణాళిక సిద్ధం చేస్తామని చెప్పారు. పరిశ్రమల స్థాపనకు ఎంఎస్ఎంఈ-1 పేరుతో వెబ్ సైట్ తీసుకువస్తున్నట్టు వెల్లడించారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# విద్యుత్ వినియోగించేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి



## విద్యుత్ ప్రమాద బాధితులకు రూ.30 లక్షలు అందించాం

## ఉమ్మడి ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ కేవిజి సత్యనారాయణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 12)

ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలు విద్యుత్ వినియోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాలని, దీని ద్వారా విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని ఉమ్మడి ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ కేవిజి సత్యనారాయణ ప్రజలను అభ్యర్ధిచారు. గురువారం సాయంత్రం స్థానిక విద్యుత్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంత్రిగా భాద్యతలు స్వీకరించిన నాటి నుంచి విద్యుత్ ప్రమాదాల మీద ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ఒక పక్క నిత్యం విద్యుత్ శాఖకు ప్రమాదాలను అరికట్టుటకు ఆదేశాలు ఇస్తూ మరోపక్క నష్టపరిహారం బాధితులకు త్వరితగతిన అందే విధంగా చర్యలు చేపట్టుతున్నారని తెలిపారు. వాటి ఫలితంగా గతంలో పోలిస్తే జిల్లాలో విద్యుత్ ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయని, అలాగే ఇప్పటి వరకు జిల్లాలో విద్యుత్ ప్రమాదాల బాధితులకు రూ. 30 లక్షలు అందిచామని ఎస్ఈ తెలిపారు.

# ఆర్టీసీ బలోపేతం అయ్యేందుకు కృషి చేస్తా

- ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- న్యూ సూపర్ లగ్జరీ బస్సులను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి
- ప్రయాణికుల సౌకర్యార్థం అద్దంకి - హైదరాబాద్‌కు మరో రెండు సర్వీసులు



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, సెప్టెంబర్ 12)

అద్దంకి బస్సు డిపోలో గురువారం న్యూ సూపర్ లగ్జరీ బస్సుల ప్రారంభ కార్యక్రమానికి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా గ్యారేజ్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం (తరువాయి 4లో...)

# రిమ్స్ సూపరింటిండెంట్‌కు ఫిర్యాదు చేసినా తీరు మారని బాషా

- భార్య డ్యూటీ చేస్తూ, దళిత సంఘాలు, మీడియా రావడంతో పరారు
- అరగంట తర్వాత భార్యాబిడ్డతో ప్రత్యక్షంలి
- దళిత పేషంట్ల పట్ల వివక్ష చూపుతున్న డాక్టర్ భాషాను సస్పెండ్ చేయాల్సిందే
- దళిత నేత నీలం నాగేంద్ర



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 12)

రిమ్స్ ఎమర్జెన్సీ క్యాజువాలిటీలో భార్య డాక్టర్ నజ్మా డ్యూటీని ఆమె భర్త భాషా నిర్వర్తిస్తున్నారని సూపరింటిండెంట్ దుర్గాదేవికి ఫిర్యాదు చేసినా, తీరు మార్చుకోని డాక్టర్ భాషాను సస్పెండ్ చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన దళితుడు కొప్పుల రామయ్య శవ పంచనామాకు హాజరయ్యేందుకు గురువారం రిమ్స్‌కు వెళ్లిన దళిత నేత నీలం నాగేంద్ర, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్యలకు రిమ్స్ లో ఉన్న మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ డాక్టర్ బాషా క్యాజువాలిటీలో విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. నిజానికి బుధవారం కూడా డాక్టర్ భాష తన భార్య నజ్మా విధులు నిర్వర్తిస్తున్నారని, ఎస్సీ పేషంట్ల పట్ల వివక్ష చూపుతున్నారని నాగేంద్ర, సుజన్, అంజయ్యలు రిమ్స్ సూపర్నెంట్ దుర్గాదేవికి ఫిర్యాదు చేశారు. బాషా డాక్టర్ 16 గంటలు డ్యూటీ చేయడాన్ని తాను కూడా గుర్తించి తప్పుపట్టానని, సరి చేసుకోమని చెప్పానని, తీరు మార్చుకోన్ని బాషాపై చర్య తీసుకుంటానని సూపర్నెంట్ దుర్గాదేవి చెప్పారు. రిమ్స్ సూపర్నెంట్ చెప్పినా 16 గంటల పాటు డ్యూటీ చేస్తూ, దళిత పేషెంట్లను హాస్పిటల్లో అడ్మిట్ చేసుకోకుండా, అడ్మిట్ అయిన పేషెంట్లను బయటికి పంపిన ఉదంతాలపై బాధితులు తనపై ఫిర్యాదు చేశారని తెలిసి కూడా డాక్టర్ భాష తన తీరు మార్చుకోలేదు. గురువారం కూడా విధులు నిర్వర్తించడాన్ని గుర్తించి అక్కడికి వెళ్లిన దళిత సంఘాలను, మీడియా ప్రతినిధులను గమనించి డాక్టర్ బాషా ఎమర్జెన్సీ క్యాజువాలిటీ వార్డు నుంచి అదృశ్యం అయిపోయారు. అరగంట తరువాత భార్యను, చంటి బిడ్డను (తరువాయి 4లో...)

# సీతారాం ఏచూరికి సిపిఎం ఘన నివాళులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 12)

సిసిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి సిపిఎం జిల్లా కమిటీ ఘన నివాళులు అర్పించింది. ఒంగోలు సుందరయ్య భవన్లో గురువారం సాయంత్రం సీతారాం ఏచూరి చిత్రపటానికి సిపిఎం నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి సీపీఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ అధ్యక్షత వహించారు. సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు వైసిద్దయ్య (తరువాయి 4లో...)



# కాకాణి గోవర్ధన్ రెడ్డి కాదు...సోషల్ మీడియా గోవర్ధన్‌రెడ్డి

- సర్వేపల్లిలో నువ్వేం మిగిల్చావని ఇప్పుడు దోపిడీ జరుగుతుంది
- ఇంగిత జ్ఞానం లేకుండా నోటికొచ్చినట్టు మాట్లాడటం మానుకో
- పురాణాల్లో దేవుళ్ల యజ్ఞాలను రాక్షసులు చెడగొట్టిన విధానంలోనే గోవర్ధన్‌రెడ్డి ఆరోపణలు
- ఇంట్లో కూర్చుని అందరిపై విమర్శలు చేస్తూ గడిపేస్తున్నాడు
- నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



4

# జిల్లాలో భూగర్భ నీటిమట్టం పెంచేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 12)

జిల్లాలో భూగర్భ నీటిమట్టం పెంచడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ఈ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆమె ఆదేశించారు. జిల్లాలో భూగర్భ వనరుల పరిస్థితిపై గురువారం సంబంధిత అధికారులతో ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని భూగర్భ వనరుల పరిస్థితిపై ఆ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టరుకు వివరించారు. జిల్లాలో 57 గ్రామాలలో పరిమితికి మించి భూగర్భ జలాలను వినియోగించిన్నట్లు తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ అక్టోబర్, నవంబర్ నెలలలో జిల్లాలో కురిసే వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ నీటిమట్టం పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ దిశగా ఇప్పటికే 14

4



# ఆర్టీసీ బలోపేతం అయ్యేందుకు కృషి చేస్తా



సూపర్ లగ్జరీ బస్సులను మంత్రి ప్రారంభించారు. అద్దంకి–హైదరాబాద్ కు ఇప్పటికే రెండు సర్వీస్‌లు ఉండగా మరో రెండు సర్వీసులు ప్రయాణికుల సౌకర్యార్థం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ గత జగన్‌రెడ్డి ప్రభుత్వంలో ఏపీఎస్ఆర్టీసీ వ్యవస్థ నిర్వీర్యమైందని, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజలు సుఖవంతంగా ప్రయాణించేందుకు ఆర్టీసీ నూతన బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.13 లక్షల కిలోమీటర్లు తిరిగిన బస్సులకు బదులుగా కొత్త బస్సులు అందించడం జరుగుతుందని, ఆర్టీసీ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అద్దంకి డిపో కి హైదరాబాదు మరియు బెంగుళూరు సుదూర ప్రాంతాలకు ప్రయాణించేందుకు అనువుగా అద్దంకి డిపోకు మరో 10 కొత్త బస్సులు ఇవ్వనున్నట్లు తెలిపారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి మూడు నెలల మూడు నెలల కాలంలో రాష్ట్రం మొత్తం మీద 1500 బస్సులు ఇవ్వడం జరిగిందన్నారు. పట్టణాల్లో విద్యను అభ్యసించే గ్రామీణ ప్రాంతాల విద్యార్థిని,విద్యార్థులకు మరియు ప్రజలకు బస్సు సేవలు త్వరలో పునరుద్ధరించనున్నట్లు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో అద్దంకి ఆర్టీసీ డిపోను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు.రానున్న రోజుల్లో అద్దంకి డిపోకు ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురానున్నామని, డిపోను ఆదర్శ డిపోగా తీర్చిదిద్దడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రీజనల్ మేనేజర్, అద్దంకి డిపో మేనేజర్ మరియు సిబ్బంది తెలుగుదేశంపార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాకాణి గోవర్ధన్ రెడ్డి కాదు... సోషల్ మీడియా గోవర్ధన్‌రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 12)**

సోషల్ మీడియా గోవర్ధన్ రెడ్డి విమర్శలపై ప్రజలు నవ్వుకుంటున్నారు. వాటిని పట్టించుకోకుండా సర్వేపల్లి సమగ్ర అభివృద్ధి ప్రయత్నంలో ముందుకు సాగాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని కోరుతున్నామని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. పొదలకూరు మండలం సూరాయపాళెం రీచ్ సందర్శన సందర్భంగా మీడియాతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వైసీపీ ఐదేళ్ల పాలనలో అస్తవ్యస్త విధానాలు, దోపిడీతో రాష్ట్రాన్ని అన్ని రకాలుగా దివాళా తీయించారు. జగన్మోహన్ రెడ్డి నుంచి ఎమ్మెల్యేల స్థాయి వరకు చేసిన అడ్డగోలు పనులు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాయి. ఆంధ్రప్రదేశ్ అంటే అరాచక ప్రదేశ్ అని ప్రపంచంలో చెడ్డపేరు వచ్చిన పరిస్థితుల్లో విజ్ఞులైన ప్రజలు ఆలోచించి చంద్రబాబు నాయుడిని ఎన్నుకున్నారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు వైసీపీ తుడిచిపెట్టుకుపోయి తెలుగుదేశం పార్టీ కూటమి ఘన విజయం సాధించిందన్నారు. చంద్రబాబు నాయుడు తన అపార అనుభవంతో రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ ఒక్కో పథకాన్ని అమలు చేయడంతో పాటు పోలవరాన్ని పూర్తి చేసే దిశగా అడుగులు వేయడంతో పాటు రాజధాని అమరావతిని అగ్రభాగాన నిలిపేందుకు శ్రమిస్తున్నారు. ప్రకృతి విపత్తులను సైతం ఎదుర్కొని మూడు నెలల్లోనే శభాష్ అనిపించుకుంటూ పాలన సాగిస్తున్న చంద్రబాబు నాయుడిని చూసి జగన్మోహన్ రెడ్డి నుంచి కాకాణి గోవర్ధన్ రెడ్డి వరకు మతి భ్రమించి మాట్లాడుతున్నారు కాకాణి గోవర్ధన్ రెడ్డిది నోరా..తాటి మట్టా...కనీసం ఇంగిత జ్ఞానం ఉండి మాట్లాడుతున్నాడా అన్నారు. గతంలో విదేశాల్లో వెయ్యి కోట్ల ఆస్తులని ఫోర్జరీ డాక్యుమెంట్లు తెచ్చాడు...ఈ రోజుకీ ఆ కేసు విషయంలో కోర్టులు, పోలీసు స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నాడు. ఇప్పుడేమో సూరాయపాళెం రీచ్ లో ఒక్క ట్రాక్టర్ ఇసుక తోలకుండానే రూ.100 కోట్ల దోపిడీ అంటున్నాడు. కాకాణి గోవర్ధన్ రెడ్డికి రాత్రి పూట కలలు ఎక్కువగా వస్తున్నట్టున్నాయ్...ఐదేళ్లుగా తాను చేసినట్టే అందరూ అక్రమాలు చేస్తారని కలలు కంటూ గడిపేస్తున్నాడు. ఆయనకు ఇంగిత జ్ఞానం ఉన్నా,,నిఖార్సైన రాజకీయ నాయకుడైనా సూరాయపాళెం రీచ్ వద్దకు రావాలి..రూ.100 కోట్లు సోమిరెడ్డి తినేశాడని ఆధారాలు చూపించాలి. ఇకపై ఆయన కాకాణి గోవర్ధన్ రెడ్డి కాదు...సోషల్ మీడియా గోవర్ధన్ రెడ్డి అన్నారు. పైసా ఖర్చు లేకుండా ఇంట్లో కూర్చుని, ఒక కెమెరా పెట్టుకుని ఇష్టం వచ్చిన వీడియోలు పెట్టుకుంటున్నాడు. చంద్రమోహన్ రెడ్డి నుంచి చంద్రబాబు నాయుడు వరకు, నారా లోకేష్ బాబు నుంచి పవన్ కళ్యాణ్ వరకు అందరిపై ఇష్టారీతిగా విమర్శలు చేయడాన్ని అలవాటుగా మార్చుకున్నాడు. అసలు సర్వేపల్లిలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దోచుకునేందుకు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఏమి మిగిల్చాడు. అంతా దోచేసుకుని ఇప్పుడు దోచుకుంటున్నారు..దాచుకుంటున్నారు అని గగ్గోలు పెట్టడానికి అసలు ఇక్కడ ఏముందని, మట్టి నుంచి క్వార్జ్ వరకు దేనినీ వదిలిపెట్టలేదు. డీఫారం పట్టాల నుంచి ఆలయ భూముల వరకు అన్నీ దోచేసుకున్నాడు. కంపెనీల ప్రతినిధులు వచ్చి ఫ్యాక్టరీలు పెట్టబోతే వాళ్లను కోట్లకు కోట్లు కావాలంటూ అడ్డంగా డిమాండ్లు పెట్టి సర్వేపల్లికి ఓ దండం అని పారిపోయే పరిస్థితి తెచ్చాడు. ఈ పరిస్థితుల్లో ఎమ్మెల్యేగా ఎన్నికైన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, ఉపాధి కల్పన దిశగా పయనిస్తుంటే ప్రతిపక్ష నేతగా సూచనలు ఇవ్వాల్సిందిపోయి సోషల్ మీడియా పోస్టింగులతో గడపడం సిగ్గుచేటన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు సోషల్ మీడియాలో వీడియోలు పెట్టుకోవడం..వాటిని చూసుకుని నిద్రపోవడం..మళ్లీ కల కనగానే ఇంకో వీడియో పెట్టడం...ఇదే ఇప్పుడు గోవర్ధన్ రెడ్డి దినచర్య అన్నారు. సోషల్



మీడియా గోవర్ధన్ రెడ్డి ఇప్పటి నుంచైనా ఆధారాలు, ఇంగిత జ్ఞానంతో మాట్లాడాలని హితవు పలుకుతున్నామన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చే వరకు ఆహా..ఓహో సర్వేపల్లిలో విజయం తనదే అంటూ ప్రగల్భాలు పలికాడు. చివరకు ఏమైంది. సోషల్ మీడియా గోవర్ధన్ రెడ్డి రెండు సార్లు గెలిచిన మెజార్టీ కంటే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి వచ్చిన మెజార్టీయే ఎక్కువ...ఆ విషయం గుర్తుంచుకోవాలని సూచిస్తున్నట్లు తెలిపారు. అధికారం పోయిన తెల్లారి నుంచి తన ఇంటి ముందు పోలీసు సైరన్లు లేవని, సెల్యూట్లు లేవని, జనం లేరని, వ్యాపారులు, కాంట్రాక్టర్లు, రియల్ ఎస్టేటోళ్లు రావడం లేదని బాధపడిపోతున్నాడు. ఈ ఐదేళ్లు బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించు. మీడియా ప్రతినిధులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకుల సాక్షిగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ఒక సలహా ఇస్తున్నా. అధికారం ఉన్నా, లేకపోయినా సోమిరెడ్డి ప్రజల మధ్యనే ఉన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కోసం, సాగునీటి కోసం పోరాటాలతో గడిపారు. దివంగత నేత జక్కా వెంకయ్యతో పాటు సోమిరెడ్డి ఎప్పుడూ రైతుల పక్షాన నిలుస్తూ వస్తున్నారు. రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు గాడిన పెట్టాలని ఎలా చూస్తున్నారో..సర్వేపల్లిని అదేవిధంగా పెట్టేందుకు చంద్రమోహన్ రెడ్డి శ్రమిస్తున్నారు. పురాణాల్లో చెప్పినట్టు లోకహితం కోసం దేవతలు యజ్ఞాలు చేస్తుంటే, రాక్షసులు వచ్చి చెడగొట్టేందుకు రకరకాల ప్రయత్నాలు చేసేవారు. ఈ రోజు సోషల్ మీడియా గోవర్ధన్ రెడ్డి పరిస్థితి అదే. ఇకపై సోషల్ మీడియా గోవర్ధన్ రెడ్డి విమర్శలను పట్టించుకోవద్దని, అతని మాటలను సీరియస్ గా తీసుకోవద్దని, మనస్సులో నుంచి ఆయన పేరు తీసేయమని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని కోరుతున్నా. సోషల్ మీడియా గోవర్ధన్ రెడ్డిని ప్రజలు మరిచిపోతున్నారు..ఇందులో ఎలాంటి అనుమానం లేదు..ఆయన పోకడ చూసి జనం నవ్వుకుంటున్నారు. సోమిరెడ్డి కుటుంబం ఏమిటో, వారి వ్యక్తిత్వమేంటో జిల్లా ప్రజలందరికీ తెలుసు. సోషల్ మీడియా గోవర్ధన్‌రెడ్డి దెబ్బకు పారిపోయిన ఫ్యాక్టరీలను తిరిగి రప్పించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు సర్వేపల్లి నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని చంద్రమోహనన్నను కోరుతున్నామన్నారు.

# జిల్లాలో భూగర్భ నీటిమట్టం పెంచేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలి

గ్రామాలకు సంబంధించి రూపొందించిన వాటర్ బడ్జెట్ ప్రణాళికను ప్రజలకు వివరించాలని చెప్పారు. ఇందులో భాగంగా వచ్చేవారం సంబంధిత గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి స్థానికులకు ఆ వివరాలను తెలియజేయాలని ఆదేశించారు. ప్రజలు ప్రస్తావించిన స్థానిక అవసరాలను కూడా ఈ ప్రణాళికలో భాగం చేసి ఆ దిశగా భూగర్భ నీటిమట్టం పెరిగేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. పరిమితికి మించి భూగర్భ నీటిని వినియోగించిన 57 గ్రామాలున్న సంబంధిత ఎనిమిది మండలాల పరిధిలోని అన్ని గ్రామాలలోనూ నీటిమట్టం పెరిగేలా వాటర్ బడ్జెట్ రూపొందించాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ దిశగా ఇరిగేషన్, ఆర్. డబ్ల్యు.ఎస్, మైక్రో ఇరిగేషన్, డ్వామా, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ చెప్పారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవడంపై వీడియోల ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కూడా కల్పించాలని ఆమె చెప్పారు. ఈ సమావేశంలో భూగర్భ జల వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ విద్యాసాగర్, డి.ఆర్.డి.ఏ.పి.డి. వసుంధర, ఏపిఎంఐపి పి.డి. పి.వి. రమణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్, డ్వామా ఏపీడీ వండర్ మాన్, ఆర్డబ్ల్యూఎస్ ఈ.ఈ. కె.మురళీధర్ రావు, ఇరిగేషన్ అధికారులు, రిలయన్స్, సార్డ్స్, ఎఫర్ట్స్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరికి సిపిఎం ఘన నివాళులు

మాట్లాడుతూ కమ్యూనిస్ట్ పార్టీ ఓ యోధుని కోల్పోయిందని, ప్రజా సమస్యలపై నినదించిన పీతారం ఏచూరి గళం మూగబోయిందన్నారు. దేశ, విదేశాలలో విదేశాంగ విధానాలపై ఆయన గళం వినిపించారన్నారు. రాజ్యసభ సభ్యునిగా ప్రజా సమస్యలను సీతారాం ఏచూరి చర్చించి. పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని కుటుయి సభ్య లకు ప్రగాఢ సాసుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీవి కొండారెడ్డి, ఎస్కే మాబు చీకటి శ్రీనివాసరావు, కంకణాల ఆంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు ప్రజా సంఘాల నాయ కులు సెంటర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**నేడు జిలావ్యాప్తంగా సంతాప సభలు**

సిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ పిలుపు సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం సంతాప సభలు జిల్లావ్యాప్తంగా నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ తెలిపారు. శుక్రవారం సిపిఎం జెండాలను అవనతం చేసి అన్ని మండల కేంద్రాల్లో సంతాప సభలు నిర్వహించాలన్నారు ఒంగోలు సుందరయ్య భవన్లో శుక్రవారం ఉదయం 10 గంటలకు జరిగే సీతారాం ఏచేర్ సంతాప సభలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

# విజయవాడ వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 12)**

ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో విజయ వాడలోని వరద బాధితులకు సహా యార్థకంగా సుమారు 5 లక్షల విలువ చేసే నిత్యవసరాల సరుకు లను పంపిణీ చేయనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి.పద్మ తెలిపారు. గురు వారం ఒంగోలులోని మాదాల నారాయణస్వామి భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో పద్మ మాట్లాడుతూ ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా విజయవాడలోని దాదాపు రెండు లక్షల మంది ప్రజలు నిరాశ్రయులైనారన్నారు. వారికి మానవతా దృక్పథంతో ఆదుకోవాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యవర్గం భావించి, విరాళాల రూపంలో నిత్యవసర సరుకులను సేకరించి, రేపు వారికి అందజేయునట్లు తెలిపారు.

ఇప్పటికే అనేకమంది విరాళాల రూపంలో సీఎం రిలీఫ్ ఫండ్ కి నిధులు ఇస్తున్నారని, మా సంఘం తరపున నేరుగా వరద బాధితులకు నిత్యవసరాల సరుకులను పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు విష్ణు మాట్లాడుతూ విజయవాడలో వరదలు రావటానికి గత, ప్రస్తుత ప్రభుత్వాలే కారణమని, బుడమేరు నది చుట్టూ అక్రమ కట్టడాలు కట్టడం వలన కాలువ పూడిపోయిందని, తద్వారా ఆ వరద నీరంత కాలని లోకి వచ్చి , వందల మంది ప్రాణాలు, లక్షల రూపాయల విలువ చేసే ఆస్తి నష్టం జరిగిందని.. ప్రభుత్వం వెంటనే స్పందించి,చనిపోయిన మృతులకు పది లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియో చెల్లించాలని, ఇండ్లు కూలిపోయిన వారికి సొంత ఇల్లు కట్టించాలని, సర్వం కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వం ఇతోధికంగా ఆదుకోవాలని ప్రగతిశీల మహిళా సంఘం డిమాండ్ చేస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల మహిళా సంఘం జిల్లా నాయకులు వేణి, సిహెచ్.పద్మ, అమ్మాజీ, శ్రావణి, మణి, ఆదిలక్ష్మి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్ సూపరింటిండెంట్‌కు ఫిర్యాదు చేసినా తీరు మారని బాషా




తీసుకొని హాస్పిటల్ కి వచ్చారు. దళిత సంఘాలను, మీడియాను గమనించి తన బిడ్డకు ఫీడింగ్ ఇచ్చేందుకు ఇంటికి వెళ్లానని డాక్టర్ నజ్మా తెలిపారు. రిమ్స్ సూపర్నెంట్ దుర్గాదేవికి కూడా చెప్పే ఇంటికి వెళ్ళానన్నారు. రిమ్స్ క్యాజువాలిటీ వార్డులో డ్యూటీ డాక్టర్లకు ప్రత్యేకంగా రూములు ఉన్నాయని, ఐఏఎస్, ఐపీఎస్ లుగా పనిచేసిన మహిళలు కూడా ప్రసూతి అనంతరం విధులు నిర్వర్తించారని, ఇళ్ల దగ్గర కూర్చొని భర్తలు చేత ఉద్యోగాలు చేయించలేదని నాగేంద్ర సమాధానం ఇచ్చారు. ఇబ్బంది అయితే సెలవు పెట్టుకోండి, అంతేగాని ఎమర్జెన్సీ వార్డులో 16 గంటల పాటు ఒకే డాక్టర్ విధులు నిర్వర్తిస్తే, పేషెంట్ల భద్రతకు హామీ ఎవరని నాగేంద్ర ప్రశ్నించారు. మీ మీద మాకు ఎలాంటి నెగిటివ్ ఒపీనియన్ లేదు, మేము ఎదుర్కొంటున్న సమస్య మీ భర్త తోనే అని నాగేంద్ర ఆమెకు స్పష్టత ఇచ్చారు. అనంతరం నీలం నాగేంద్ర మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ హాస్పిటల్స్ వ్యవస్థను బలహీనపరిచేలా ప్రైవేట్ హాస్పిటల్స్ మేనేజ్మెంట్లతో కుమ్మక్కయిన డాక్టర్ బాషా ప్రభుత్వ హాస్పిటల్స్ కు వచ్చే పేషంట్లను ప్రైవేట్ హాస్పిటల్స్ కు పంపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర కులాల దాడుల్లో గాయపడిన ఎస్సీ ఎస్టీలను జిల్లాలోని ఏరియా వైద్యశాలల్లోని సిబ్బంది స్థానిక పరిస్థితులకు ప్రభావితమై రిమ్స్ కు రిఫర్ చేస్తున్నారన్నారు. రిమ్స్కు వచ్చిన ఎస్సీ ఎస్టీ బాధితులను డాక్టర్ బాషా అడ్మిట్ చేసుకోవడం లేదన్నారు. అవుట్ పోస్ట్ పోలీసులకు సమాచారం ఇవ్వటం లేదన్నారు. ఒంగోలుకు చెందిన మక్కెన వర కుమార్ అనే దళిత యువకుడు ఇతర కులాల వ్యక్తుల దాడిలో తీవ్రంగా గాయపడి, పక్కటెముకలు కూడా విరిగిపోతే, బాధితున్ని కొన్ని గంటలు కూడా రిమ్స్‌లో ఉంచుకోకుండా తెల్లవారకుండానే రిమ్స్ నుంచి భయపెట్టి బలవంతంగా గెంటివేశారని నాగేంద్ర మండిపడ్డారు. డాక్టర్ బాషా ఉద్దేశపూర్వకంగా చేస్తున్న తప్పులపై రిమ్స్ సూపరింటిండెంట్‌కు ఫిర్యాదు చేశామని, ఈ నెల 10న నలుగురు డాక్టర్ల బృందంతో విచారణ జరుగుతామని హామీ ఇచ్చారన్నారు. అయితే ఇద్దరు డాక్టర్లు మాత్రమే విచారణకు వచ్చారని మరో ఇద్దరు డాక్టర్లు గైర్హాజరయ్యారని నాగేంద్ర తెలిపారు. దళితుల పట్ల ఇంకా వివక్ష కొనసాగుతూనే ఉందనేందుకు మక్కెన వర కుమార్, దమ్ము నరసింహ కుమార్, గోగులమూడి నాగేంద్రమ్మ ఘటనలు ఉదాహరణ అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై సత్య కుమార్ ఒంగోలు రిమ్స్ ను సందర్శించాలని, దళితుల పట్ల కొనసాగుతున్న వివక్షతను అడ్డుకోవాలని, ప్రైవేట్ హాస్పిటల్స్ లో చేరాలని పేషంట్లను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వ డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని, డాక్టర్ బాషాను సస్పెండ్ చేయాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కాకుమాను రవి పాల్గొన్నారు.

# రూ.50 వేలు పలికిన గణేశుని లడ్డు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 12)**
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఒంగోలు నెల్లూరు బస్టాండ్‌లోని శ్రీ విజ్ఞేశ్వర దేవస్థానం ఆవరణలో ఏర్పాటుచేసిన గణేశుని ఉత్సవాలలో భాగంగా లడ్డు వేలం పాట నిర్వహించారు .ఈ లడ్డు వేలంపాటలో పెద్దలడ్డును రమావత్ చిరంజీవి 50.116 వేలకు చేజిక్కించుకోగా, రెండవ చిన్న లడ్డును రాజా అనే భక్తుడు రూ.8,116తో చేజిక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు పవన్ కళ్యాణ్, తిరుపతయ్య, గోపి, చిరంజీవి, తోటకూర శ్రీకాంత్, సాయి, నాని, గోలి, సతీష్, జక్కా, వెంకటేష్, దుర్గ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. వేలంపాట అనంతరం మేళతాళాలతో గణనాథుడు నిమర్జనానికి కొత్తపట్నం సముద్ర తీరానికి బయలుదేరి వెళ్లారు.

# జిల్లా గృహ నిర్మాణ సంస్థ పీడీని కలిసిన నేతలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 12)**
ప్రకాశం జిల్లా గృహ నిర్మాణ సంస్థ పీడీగా ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పెరుగు శ్రీనివాస ప్రసాద్‌ను బహుజన గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుబ్బారావు మాదిగ హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా అధ్యక్షులు లక్కీ పోగు వెంకట్రావులు మర్యాదపూర్వంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# మొక్కల పెంపకం జీవకోటికి ప్రాణాధారం

## ఏకేయూ సిడిసి డీన్ డాక్టర్ సోమ శేఖర

## మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న సోషల్ వర్క్ విభాగం అధ్యాపకులు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 12)**
మొక్కలు జీవకోటికి ప్రాణ వాయువును అందిస్తాయని, చెట్లను పెంచడం ద్వారా జీవనోపాదులకు ఎంతో మేలు జరుగు తుందని ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం సిడిసి డీన్ డాక్టర్ జి.సోమ శేఖర అన్నారు. గురువారం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ప్రాంగణంలో పరిపాలనా భవనం ముందు ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ ఆద్వర్యంలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమానికి సిడిసి డాక్టర్ సోమ శేఖర ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు మానవాళికి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక బృహత్తర కార్యక్రమం లాగా చేపట్టిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు,రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కే.పవన్ కళ్యాణ్ తదితరుల పిలుపు మేరకు మొక్కలు పెంచే కార్యక్రమాన్ని ఆంధ్రకేసరి యూనివర్శిటీలో కూడా నిరాటంకంగా చేపడు తున్నామనీ, పర్యావరణ పరిరక్షణ కోసం ఎంతగానో కృషి చేయడం, పర్యావరణ సమతుల్యతను కాపాడటం, కాలుష్య నివారణతో బాటు, ప్రాణవాయువును అందించడం,అధిక పరిమాణంలో వర్షాలు కురిపించడం వల్ల చెట్లు ప్రస్తుత కాలానికే కాకుండా, భావి తరాలకు కూడా ఎంతగానో ఉపయోగ పడతాయని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనం - మనం కార్యక్రమాన్ని ఏ.కే.యూ.ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు తదితరుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని యూనివర్శిటీ నందు అన్ని వేళలా నిర్వహించ గలుగుతూ ఉన్నామని డాక్టర్ హర్ష ప్రీతం దేవ్ కుమార్ తెలిపారు.ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల సోషల్ వర్క్ విభాగం హెచ్.ఓ.డి.డాక్టర్ పిల్లి. వెంకట రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా జీవనోపాదులకు ప్రయోజనాలను అందిస్తున్న మొక్కలను అన్ని ప్రాంతాల్లో నాటాలని, అదే సమయంలో వాటిని బ్రతికించుకొని భవిష్యత్ లో జీవకోటికి ఉపయోగపడే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపు ఇవ్వడం జరిగింది.




యూనివర్శిటీ కళాశాల సోషల్ వర్క్ విభాగం అధ్యాపకులు,ఇంజనీరింగ్ విభాగం ఇన్చార్జి డాక్టర్ ఆర్.శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ శాస్త్ర మేధావులు సూచించిన ప్రకారం నేటి ఆధునిక కాలంలో సమాజాన్ని కాలుష్య కోరల నుంచి కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకం కార్యక్రమంలో తప్పకుండా భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# సరైన పత్రాలు లేకుండా రోడ్డు పై వాహనాల రాకపోకలు చేస్తే కఠిన చర్యలు

## హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే చర్యలు

## మోటారు వాహనాల చట్టానికి భిన్నంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

## కందుకూరు ప్రాంతీయ రవాణా అధికారి లక్ష్మి హితవు



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 12)**
జాతీయ, రాష్ట్ర, గ్రామీణ రహదారుల పై వాహనాల నడిపే వారు మోటారు వాహన చట్టం, నిబంధనలకు లోబడి వాహనాల రాకపోకలు సాగించాలని వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు కలిగి ఉండాలని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరు ప్రాంతీయ రవాణా అధికారి టి. వి.ఎన్.లక్ష్మి హితవు చెప్పారు. పదోన్నతి పై చిలకలూరి పేట నుండి కందుకూరు ప్రాంతీయ రవాణా అధికారిగా పదోన్నతి పై వచ్చిన ఆమె గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె సిబ్బందితో పరిచయ కార్యక్రమం సందర్భంగా సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చి తమ విధానానికి అనుగుణంగా నడుచుకోవాలని కోరారు. కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ పరిధిలో రాష్ట్ర రహదారి, జాతీయ రహదారి, ప్రాంతీయ రహదారుల పై వివిధ రకాల వాహనాల నడిపే వారు తప్పనిసరిగా ట్రాన్స్పోర్ట్ చట్టానికి లోబడి వాహనాల నడపాలని, వాహనాల వద్ద తప్పనిసరిగా సంబంధిత సరయిన పత్రాలు కలిగి ఉండాలని ఆమె హితవు చెప్పారు. వాహనదారులు వారి వారి వాహనాలకు సంబంధించి భీమా పాలసీలు కలిగి ఉండాలని తప్పనిసరిగా తర్డ్ పార్టీ భీమా కూడా చెల్లించి ఉండాలని సూచించారు. ప్రమాదల నివారణకు ప్రజలు, వాహన చోదకులు, వాహన దారులు తప్పనిసరిగా రవాణా శాఖ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆమెను కలిసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



**(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, సెప్టెంబర్ 12)**
తీర ప్రాంత మండలం పాత సింగరాయకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు జాతీయ స్థాయి ఫ్లోర్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల తోపాటు గ్రామాల్లో తగిన సౌకర్యాలు సరిపడా లేక పోయినా తమలో ఉన్న సామర్థ్యాన్ని, క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి జాతీయ స్థాయి ఫ్లోర్ బాల్ పోటీలకు విద్యార్థినులు ఎంపిక కావడంతో పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. పాత సింగరాయకొండ కొండ కి చెందిన సి హెచ్ తులసి, డి అక్షర, సి హెచ్ పూజ లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మజ మీడియాకు తెలిపారు.ఈ క్రీడాకారులు సెప్టెంబర్ 1న నర్సరావు పేట లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో జరిగిన 18 వ రాష్ట్ర స్థాయి ఫ్లోర్ బాల్ పోటీలలో అండర్ 14 బాలికల విభాగంలో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి జట్టులో స్థానం సాధించారు. జాతీయ పోటీలకు ఎంపికయిన విద్యార్థి క్రీడాకారులు చెన్నై రాష్ట్రం చెంగల్పట్టు లో 27 తేదీ నుండి జాతీయ పోటీలలో రాష్ట్ర క్రీడా ప్రతినిధులు గా ప్రాతినిధ్యం వహిస్తారని ప్రధానోద్యాయురాలు మీడియాకు వివరించారు. జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థి క్రీడాకారులను పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

# సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్‌ను కలసిన ఏపియుడబ్లూజే బృందం

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 12)**
మార్కాపురం డివిజన్ నూతన సబ్ కలెక్టర్ బి సవినాథ్ వెంకట్ త్రివినాగ్‌ను ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపియుడబ్లూజే) ప్రతినిధి బృందం గురువారం తన కార్యాలయంలో మర్యాదా పూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ ను కలిసిన వారిలో ఏపియుడబ్లూజే జిల్లా అధ్యక్షులు ఎన్ వి రమణ, వార్త బ్రాంచి మేనేజర్ మూల అల్లూరి రెడ్డి, ఐజేయు మాజీ సభ్యులు జి ఎల్ నరసింహ రావు,కెవి సత్యనారాయణ, జిల్లా యూనియన్ సహాయ కార్యదర్శి బంకా శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి. మోహన్ రెడ్డి,ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె బాజీవలి, జిల్లా కోశాధికారి డి.బాబి, జిల్లా కమిటీ సభ్యులు ఎస్ కె అన్ను, మల్లికార్జున రెడ్డి,ఎస్ కె బషీర్, మల్లికార్జున, శేఖర్, ఎస్ కె రఫీ, సికిందర్, వై సుబ్బారావు, అంకయ్య, తదితరులు ఉన్నారు.




## డాక్యుమెంటు పోయినది

ప్రకాశం జిల్లా పొదిలి మండలం పొదిలి గ్రామంలో ప్రస్తుతం నివాసం ఉంటున్న పాతకోట అంజిరెడ్డి రామాంజనేయులు తండ్రి పెద్ద కోటిరెడ్డి కి చెందిన ఒరిజనల్ రిజిస్టర్ డాక్యుమెంట్ నెం. **2998/1819** తీసుకుని తన స్వగ్రామమైన కొనకనమిట్ల మండలం రేగడిపల్లి నుంచి ఈ నెల **7**వ తేదీన ప్రస్తుతం నివాసం ఉంటున్న పొదిలికి వస్తున్న క్రమంలో పొదిలి పట్టణానికి చేరుకుని కూరగాయలు కొనుగోలు చేసి ఇంటికి వెళ్ళి చూసుకోగా డాక్యుమెంట్ ఎక్కడో పడిపోయినట్లు గుర్తించాను. కావున సదరు డాక్యుమెంట్ దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
పాతకోట అంజిరెడ్డి రామాంజనేయులు
తండ్రి పెద్ద కోటిరెడ్డి,
రేగడిపల్లి గ్రామం,
డోర్ నెం. **5-69**, కొనకనమిట్ల మండలం,
ప్రకాశం జిల్లా.
సెల్ నెం. **9885541642**
(ఆధార్ నెం. **5494 5799 4161**)

## లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించాలి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 12)
గిద్దలూరు పట్టణంలో లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించాలని కమీషనర్ వెంకటదాస్ సూచించారు. గురువారం పట్టణంలోని కోటగడ్డ వీధిలో సచివాలయాన్ని నగర పంచాయతీ కమీషనర్ వెంకట దాసు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని గిద్దలూరు నగర పంచాయతీ ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే తనను నేరుగా కలవచ్చని కమీషనర్ వెంకట దాసు తెలిపారు.

## గణపతి పూజలో రెవెన్యూ మంత్రి అనగాని, ఎమ్మెల్యే ముత్తుముల



(షణ్ముఖ వెలుగు, విజయవాడ, సెప్టెంబర్ 12)
విజయవాడలోని తాడేపల్లెలో ఏర్పాటు చేసిన గణపతికి రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్‌తో పాటు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుని కృపతో గిద్దలూరు నియోజకవర్గం అభివృద్ధి సాధించాలని ప్రార్థించారు.

## 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి




(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 12)
జాతీయ లోక్ అదాలత్‌ను ఈ నెల 14 వ తేదీన కనిగిరి కోర్టు ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు కనిగిరి కోర్టు న్యాయమూర్తి, మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ కె. భరత్ చంద్ర వెల్లడించారు. పోలీసులు రాజీ పడదగ్గ కేసుల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. లోక్ అదాలత్‌లో కేసులు రాజీ చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను కక్షిదారులకు వివరించి, ఎక్కువ కేసులు రాజీ చేసేందుకు కృషి చేయాలన్నారు. లోక్ అదాలత్‌లో కేసు రాజీ అయితే ఇరు పక్షాలకూ గెలుపే ఉంటుందని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రభుత్వ ధనాన్ని దారిమళ్ళించారు

### మాజీ జడ్పీటీసి అమ్మిరెడ్డి రామిరెడ్డి అవినీతి పై ధ్వజం
### బిజెపి మండల పార్టీ అధ్యక్షులు వీరారెడ్డి





S.No :16 Cluster Name :10890766006
Pension ID :108761712
Name :Amireddy Eswaramma
UID Number:********2597
Paid Date:2024-08-31 07:11:01.483
Scheme :S.Women Amount :4000
Payment Mode :Self Paid By :AHA

(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, సెప్టెంబర్ 12)
పెద్ద దోర్నాల మండలంలోని పెద్ద బొమ్మలాపురం గ్రామంలో ప్రభుత్వ ధనాన్ని దారి మరలించారని దోర్నాల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సురవరం గండి వీరారెడ్డి స్థానిక శివసదనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ 2018 నుండి 24 వరకు ప్రధానమంత్రి 14వ,15వ ఆర్థిక సంఘం నిధులను పెద్ద బొమ్మలాపురం గ్రామ పంచాయతీలో నాయకులు అధికారులు కుమ్మక్కై దోచుకు తిన్నారన్నారు. కోట్ల రూపాయల నిధులను దుర్వినియోగం చేశారని మీడియా సమావేశంలో అన్నారు. తన దగ్గర తగిన ఆధారాలు ఉన్నాయని పత్రికా ముఖంగా తెలియజేశారు. పెద్ద బొమ్మలాపురం గ్రామంలో ఎన్ని బిల్డింగులు నిర్మించారు, ఎన్ని బోర్లు వేశారు, ఏ ఇంటింటి దగ్గర పైపులైన్లు,కొళాయిలు బిగించారు, పంచాయతీ సెక్రెటరీ కానీ, ఎంపీడీవో గాని నిజం నిగ్గు తేల్చాలన్నారు. ఎంత ఖర్చు పెట్టి పెద్ద బొమ్మలాపురం గ్రామం లో అభివృద్ధి పనులు చేశారో తెలియజేయాలన్నారు. ఓఎస్సీ వర్గానికి చెందిన దళితులకు సర్పంచ్ గా అవకాశం వస్తే తనకున్న ధనదాహంతో కోర్టుకు వెళ్లి ఎస్సీల సర్పంచి రిజర్వేషన్లు రద్దు చేయించిన ఘనత మాజీ జెడ్పీటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డికి దక్కుతుందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఇదేనా అంటూ ప్రశ్నించారు. తన సొంత వదిన ఒంటరి మహిళ కాకపోయినా, ఒంటరి మహిళ అయినట్లు వదినకు ఒంటరి మహిళ పెన్షన్ ఇప్పిస్తున్నారు.ఐడి నెంబర్ 108761712. పేదలకు అందాల్సిన రాయితీలను సంపన్నులకు కట్టబెడుతున్నారు. మాజీ మంత్రి ఆదిములపు సురేష్ అండదండలతో అక్రమాలకు తెరతీసి కోట్లు సంపాదన దాచుకున్నారు. సామాన్యుడు ఆర్థికంగా రాజకీయంగా ఎదగటం ఇష్టంలేని మాజీ జెడ్పీటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి మొదటినుండి వివక్ష చూపుతూ తన స్వార్థం కోసం స్వార్థ రాజకీయాలు చేశారన్నారు. ఈ మీడియా సమావేశంలో భాష, అంబటి అల్లురిరెడ్డి, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ లైన్ పనులను పరిశీలించిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి



(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, సెప్టెంబర్ 12)
మండలంలోని రావినూతల గ్రామంలో 5కోట్ల రూపాయల వ్యయంతో హెచ్‌వీడీఎస్ నిధుల ద్వారా మంజూరు చేయబడిన విద్యుత్ కనెక్షన్ల నిర్మాణ పనులు, సబ్ స్టేషన్ ఆవరణలో బ్రేకర్ ఏర్పాటుకు సంబంధించిన పనులు, 1.82 కోట్ల వ్యయంతో కుర్రవానిపాలెం గ్రామానికి సంబంధించిన నూతన లైన్ పనులను గురువారం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు సోదరుల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు రాష్ట్రంలో కొత్తగా 40,336 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయడం అందులో భాగంగా అద్దంకి నియోజకవర్గానికి 1363 కనెక్షన్లు 21కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. వీటి మొత్తం కనెక్షన్లు ఇవ్వడం కోసం కావల్సిన ట్రాన్స్‌ఫార్మర్లు 355 అవసరమయ్యాయని, గతంలో 85 ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఇప్పుడు 105 ట్రాన్స్ ఫార్మార్లకు సంబంధించిన 5 కోట్ల రూపాయల పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయన్నారు. మరో 16 కోట్ల రూపాయల పనులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ సరఫరా డిమాండ్లపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. దేశంలో విద్యుత్ సంస్కరణలను మొదటిగా ప్రారంభించింది చంద్రబాబేనని అన్నారు. దేశంలోనే అత్యుత్తమంగా ఏపీ విద్యుత్ శాఖను తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం విద్యుత్ శాఖను అస్తవ్యస్తంగా మార్చిందని అన్నారు. అలాగే పక్కా ప్రణాళికతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని. రానున్న రెండేళ్లలో అన్ని గ్రామాల్లో డ్రెయిన్లు, సిమెంట్ రోడ్లు పూర్తి స్థాయిలో ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో అన్ని సమస్యలు పరిష్కరించడంతో పాటు పల్లెల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ మస్తాన్ రావు, ఏఈ మైలా శ్రీనివాసరావు స్థానిక తెలుగుదేశంపార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.



## పొదుపు మహిళల ఆవేదన పరిష్కారానికి జనసేన గునుకుల కిషోర్ హామీ





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 12)
తమ పొదుపు గ్రూపు లీడర్లుగా వ్యవహరించిన వారు కట్టిన అమౌంట్‌ని పుస్తకాలలో ఎంటర్ చేయక వచ్చిన సబ్సిడీల సమాచారం లబ్దిదారులకు ఇవ్వక ఇబ్బంది పెడుతున్నారు. ఈ సారి ఏర్పడబోయే గ్రూపులో వారి పేరు ఉండరాదని పొదుపు గ్రూపు సభ్యులు జనసేన నాయకులు కిషోర్ గునుకులను సంప్రదించగా, వారు గురువారం బృందావనం వద్ద గల పొదుపు కార్యాలయంలో విచారించారు. మెజారిటీ గ్రూపు సభ్యులు వద్దని చెప్తే ఆ లీడర్లను తొలగించవచ్చు. ఏడు మంది సభ్యులు వారి లీడర్ల వల్ల ఇబ్బంది పడుతున్నాను అని తెలిపినందున వారిని గ్రూపు నుంచి వారిని తొలగించాలని కార్యవర్గాన్ని కోరారు. గత పదేళ్ల నుంచి కష్టపడి తీసుకున్న పొదుపు రుణాలను చెల్లిస్తున్నా, వీటిలో అవకతవలకు వీరు భాద్యులు అవుతున్నారు. తీసుకున్న రుణం తాలూకు వాయిదా సక్రమంగా కట్టినా కట్టలేదని ఇబ్బంది పెడుతున్నారు. ఈ విషయాన్ని నెల్లూరు సిటీ ఎమ్మెల్యే మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకువచ్చి బాధితులకు న్యాయం జరిగేలా చూసి, ఏర్పడబోయే గ్రూపులో వారి పేర్లు లేకుండా ఉండేటట్లు వారితో చర్చిస్తామని గునుకులు కిషోర్ హామీ ఇచ్చారు.

## సీతారాం ఏచూరి మృతిపై మాజీమంత్రి శిద్దా దిగ్భ్రాంతి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 12)
సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సామాజిక శాస్త్ర వేత్త సీతారాం ఏచూరి మరణం బాధాకరమని మాజీమంత్రి శిద్దా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేస్తూ ఉన్నత విద్యావంతునిగా తెలుగు రాష్ట్రం నుంచి భారత కమ్యునిస్టు మార్క్సిస్టు పార్టీలో ఉన్నత బాధ్యతలు చేపట్టి కమ్యూనిస్టు భావజాలాన్ని బలంగా ముందుకు తీసుకెళ్ళి ప్రజల కోసం చేసిన వామ పక్ష పోరాటంలో ఆయన పాత్ర మరువలేనిదన్నారు. ఆయన మృతిపట్ల సంతాపం ప్రకటిస్తూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు మాజీమంత్రి శిద్దా రాఘవరావు అన్నారు.

## అడవి పంది దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలు



(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, సెప్టెంబర్ 12)
మండలంలోని కొత్తూరు గ్రామంలో పశు గ్రాసం సేకరించినందుకు పొలానికి వెళ్లిన యేర్వ జయరామిరెడ్డి పై పిల్లలతో కూడిన అడవి పంది దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది, గాయపడిన యేర్వ జయరామిరెడ్డిని పెద్ద దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రభుత్వ వైద్యులు మెర్సీ ప్రియాంక వైద్యశాలలో ప్రథమ చికిత్స అందించారు. దాడిలో గాయపడిన వ్యక్తికి అందించాల్సిన వ్యాక్సిన్ పెద్ద దోర్నాల వైద్యశాలలో అందుబాటులో లేకపోవడంతో అడవి పంది దాడిలో తీవ్ర గాయాలు అయిన జయరామిరెడ్డిని మెరుగైన చికిత్స కోసం మార్కాపురం ఏరియా వైద్యశాలకు తరలించారు.

## ఐ టీడీపి అధ్యక్షునికి మంత్రి నారా లోకేష్ ప్రశంస

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, సెప్టెంబర్ 12)
సామాజిక మాధ్యామాల వేదికగా కూటమి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తూ, వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించడంలో ప్రథమ స్థానంలో నిలిచిన అద్దంకి ఐ టిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లాకు విద్యా, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ పంపిన అభినందన ప్రశంసా పత్రాన్ని గురువారం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఐటిడిపిని మరింత బలోపేతం చేయాలని, వైసిపి చేసే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని మంత్రి గొట్టిపాటి కరిముల్లాకు సూచించారు.



## నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ మెటీరియల్స్‌ను పంపిణి చేసిన డాక్టర్ పిచ్చయ్య



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 12)
పట్టుదలతో చదివితే పోటీ పరీక్షల్లో విజయం సాధించవచ్చని యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య తెలిపారు. మండల పరిధిలోని పొదిలికొండ పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 12 మంది విద్యార్థులకు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు అవసరమైన స్టడీ మెటీరియల్స్ ను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చు కోవాలన్నారు. వివిధ రకాల పోటీ పరీక్షలు రాసి తమ ప్రతిభను నిరూపించు కోవాలన్నారు. విద్యార్థులు పరీక్ష రాసేందుకు చెల్లించాల్సిన ఫీజులను, అవసరమైన పరీక్ష సామాగ్రిని, మెటీరియల్స్‌ను తన సొంత నిధులతో చెల్లిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వరలక్ష్మమ్మ ,జనార్ధన్ రెడ్డి, బాల సుందరం, ప్రమీల నారిశ్రీ, పీరయ్య తదితరులు పాల్గొని విద్యార్థులకు ఉచితంగా మెటీరియల్స్ పంపిణీ చేసిన డాక్టర్ మొర్రి పిచ్చయ్యను అభినందించారు. పాఠశాల విద్యార్థులు దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి సచివాలయ పరిధిలో విష జ్వరాలపై అవగాహన, మెడికల్ క్యాంపు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 12)
మండల కేంద్రమైన ఉలవపాడు 1 సచివాలయం పరిధిలోని ఒరిగిచేను సంఘంలో గురువారం నెల్లూరు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు లార్వా సర్వే, ఫీవర్ సర్వే అలాగే కరేడు వైద్యాధికారి డాక్టర్ కే శ్రీనివాస్ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపును పర్యవేక్షించడానికి , ఫీల్డ్ వెరిఫికేషన్‌కు కందుకూరు డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రియంవద మేడం పర్యవేక్షించారు. అలాగే గ్రామంలోని ప్రజలతో మాట్లాడి అక్కడ వారికి ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కల్పించడం జరిగింది. ఎక్కడ జ్వరాల కేసులు నమోదు అయితే అక్కడ కచ్చితంగా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని వర్షాలు పడిన వెంటనే నీరు నిల్వ లేకుండా చూసుకునేటట్లు ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి సచివాలయం పరిధిలో కూడా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ప్రస్తుతానికి మన్నేటికోటలో మరియు ఉలవపాడు లో మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరిగిందని వివరించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో, లక్ష్మీనారాయణ, పీహెచ్ఎన్ సీతారాములు, ఏఎన్ఎం పద్మ, సరిత, సిహెచ్ఓఎస్ ఓ స్వాతి, ఎస్ దివ్యత, వై నగేష్, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్త అల్తాఫ్ పాల్గొన్నారు.

# రేపటి నుంచి డిగ్రీ మూల్యాంకనం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 12)

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సంబంధించిన మూడవ సంవత్సరం ఐదవ సెమిస్టర్, ఆరవ సెమిస్టర్ సంబంధించిన మూల్యాంకనం స్థానిక డిఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఒంగోలు యందు ఈ నెల 13వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు నుంచి ప్రారంభం అవుతాయని క్యాంప్ ఆఫీసర్ అయిన డాక్టర్ డి.కళ్యాణి ఒక్క ప్రకటనలో తెలిపారు. మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, స్టేటస్ , కామర్స్ సంబంధించిన అన్ని సబ్జెక్టులు పేపర్లు వచ్చాయని, క్యాంప్ ఆఫీసర్ పేర్కొన్నారు. అయితే ఉమ్మడి ప్రకాశం జిల్లా యందు ఉన్న ప్రభుత్వ, ఎయిడెడ్ , ప్రైవేట్ కళాశాల అధ్యాపకులు అందరూ తమ యూనివర్సిటీ అపాయింట్మెంట్ ఐడి కార్డు, పర్సనల్ ప్రొఫైల్, కళాశాల రిలీవింగ్ తీసుకొని రావాలన్నారు. అందరూ హాజరు కావలసిందిగా క్యాంప్ ఆఫీసర్ ఒక ప్రకటనలో తెలిపారు.యూనివర్సిటీకి సంబంధించిన అపాయింట్మెంట్ ఐడి కార్డులు తమ కళాశాలలో ఉన్నాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ లెటర్ ద్వారా నుండి ఐడి కార్డులు పొందాలన్నారు. స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సబ్జెక్టులు కూడా వచ్చాయని క్యాంప్ ఆఫీసర్ డాక్టర్ డి కళ్యాణి ఒక ప్రకటనలో తెలిపారు.

# బిజెపి పాలనలోనే దేశం సమగ్రాభివృద్ధి ఎం శంకర్



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 12)

భారతీయ జనతా పార్టీ పాలనలో దేశం సమగ్రాభివృద్ధి సాధించిందని గిద్దలూరు పట్టణ అధ్యక్షులు ఎ శంకర్ అన్నారు. గిద్దలూరు పట్టణములో ఎరుకల కాలనీలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమం లో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, అసెంబ్లీ ఎస్ సి మోర్చ ఇంఛార్జి బండారి జయ ప్రసాద్, నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ దేశానికి పేరు ప్రతిష్టలను తీసుకువచ్చిన, అభివృధి పథంలో నడిపిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పార్టీలో సభ్యత్వం తీసుకొని దేశ ఆర్థికాభివృద్ధిలో బలమైన నాయకత్వం కోసం ప్రజలు భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకోవాలని కోరారు.

# గ్రామోత్సవంలో గణనాథుడు అత్యంత వైభవంగా జరిగిన విఘ్నేశ్వరుని ఊరేగింపు



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, సెప్టెంబర్ 12)

మండల కేంద్రమైన మర్రిపూడి లోని గౌడ కాలనీలో యువకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహానికి గత ఆరు రోజుల నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి, గురువారం ఆర్భాటంగా అత్యంత వైభవంగా గ్రామంలో విగ్నేశ్వరుని నగర ఉత్సవం నిర్వహించారు. బుధవారం వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులందరికీ భోజన వితరణ చేశారు. ఈ సందర్భంగా ముగ్గులు పోటీలు నిర్వహించి విజేతలకు ప్రోత్సాహకాలను అందజేశారు. కార్యక్రమం యువకులు ,చిన్నారులు, మహిళలు, గులాములు చల్లుకుంటూ జై బోలో గణేష్ మహారాజ్‌కి జై అంటూ డిజెల సౌండ్లతో చిన్నారులు డ్యాన్స్ వేస్తూ టపాసులు పేలుస్తూ ఆనందోత్సవాల మధ్య వినాయకుని ఊరేగింపు జరిగింది. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం వినాయకుని నిమజ్జనానికి తరలి వెళ్లారు.

# సీతారాం ఏచూరి మరణంపై విచారం వ్యక్తం చేసిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 12)

నిరంతరం ప్రజా ఉద్యమాల్లో గడిపిన సీతారాం ఏచూరి కానరాని లోకాలకు చేరడం బాధాకరమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. 1974లో రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆయన మచ్చలేని నేతగా గుర్తింపు పొందారు. రాజ్యసభ సభ్యునిగానూ పెద్దల సభలో ప్రజావాణి వినిపించారన్నారు. జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన గొప్ప ప్రజా నాయకుడు అన్నారు. సీతారాం ఏచూరి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు.

# పందులను నివాస ప్రాంతాలకు దూరంగా ఉంచాలి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 12)

ఒంగోలు నగరపాలక సంస్థలో పశువుల పెంపకం దారులతో మునిసిపల్ కమిషనర్ కే. వెంకటేశ్వరరావు మున్సిపల్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతము వర్షాకాలం వచ్చి ఉందని, పందుల పెంపకం వలన విచ్చలవిడిగా పుర నివాసముల మధ్యలో సంచరించి దుర్గంధం వెదజల్లుచు, నగర ప్రజల ఆరోగ్యమునకు అంత రాయము కలిగి పరిస్థితిని ఏర్పడుతుందన్నారు. దీని ద్వారా నగర నివాసులకు ఫ్లూ వ్యాధి, మెదడు వాపు వ్యాధి, లెప్టోస్పిరోసిస్, టాక్సోస్మానస్, బ్రూసెల్లోసిస్, తులరేమియా,బైణినెలోసిస్, స్వైన్ ఇచ్చుఎంటా, సాల్మొనెల్లా, హెపటైటీస్ మరియు వ్యాధికారక ఇకోలి లాంటి భయంకర వ్యాధులు ప్రవేటుటకు అవకాశం ఉన్నందున ముందు భాగం చర్యలో భాగంగా పందులను పట్టణ నివాస ప్రాంతాలకు 5 కిలో మీటర్ల దూరప్రాంతములో పందులకు దొడ్డులను ఏర్పాటు చేసుకొని ఉండాలన్నారు. ఆహారమును అందించే వసతి ఏర్పాటు చేసుకొనవలయును. లేకుంటే మీపై చట్టపరిధికి లోబడి చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు. నగరప్రాంతంలో ఆవులు, బర్రెలు, దూడల పెంపకదారులు నగర పరిధిలో మీయొక్క పశువులను విచ్చల విడిగా వదిలి, వాహనముల రాకపోకలకు అంతరాయము కలిగి ప్రమాదములు కలుగుటకు అవకాశం కలిగిస్తున్నాయన్నారు. మీ యొక్క పశువులు పుర వీధులలో విచ్చలవిడిగా తిరిగి అశుభ్రత కలిగించుచున్నవి. మీ పశువులను వెంటనే మీ యొక్క స్వస్థలంలో పశువులశాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. లేనిచో చట్ట పరిధికి లోబడి మీ పశువులను బందెల దొడ్డి యందు నిర్బంధించి అపరాధ రుసుము విధించబడునని తెలిపారు. పందుల యజమానులకు, పశువుల యజమానులకు తెలియ జేయుట ఏమనగా పైన సూచించిన విధముగా చర్యలను తీసుకొని రాత పూర్వకముగా కమీషనరు వారికి సమర్పించి, నగర ప్రజల యొక్క ఆరోగ్యాన్ని కాపాడుటకు నగర అధికారులకు సహకరించాలని కోరారు.

# వరద బాధితుల సహాయార్థం

- మెప్మా మహిళాలు రూ.11,02,450 విరాళం అందజేత
- అంత పెద్ద మొత్తం విరాళం ఇవ్వడం అభినందనీయం
- ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 12)

జిల్లా పరిధిలోని మెప్మా మహిళలు పది రూపాయలు నుండి స్వచ్ఛందంగా వారికి తోచినంత విరాళం అందచేయుటకు ముందుకు రావడం అభినందనీయం అని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అన్నారు. ఈ నిధులు సభ్యులు నుండి ఎస్ హెచ్‌జిలు, స్లం సమాఖ్యలుకు, అక్కడ నుండి పట్టణ సమాఖ్యలకు జమ చేసిన మొత్తం విరాళం రూ.11,02,450 ముఖ్య మంత్రి రిలీఫ్ ఫండ్‌కు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ చేతులు మీదగా పంపడం జరిగిందని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ టీ రవికుమార్ తెలిపారు. ఒంగోలు - 6,40,000, మార్కాపురం - 1,50,000, కనిగిరి - 1,02,000, చీమకుర్తి - 92,150, గిద్దలూరు - 68,300, దర్శి - 50,000 వెరసి మొత్తం రూ.11,02,450 రాష్ట్ర మెప్మా మిషన్ డైరెక్టర్ ద్వారా చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ కు జమ చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ గంగాడ సుజాత, అంబటి ప్రసాద్, శాండిల్, మాల్యాద్రి పలువురు కార్పొరేటర్స్, మెప్మా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పూర్ణచంద్రరావు, సీ అకౌంటెంట్ దుర్గా భవాని, సీస దేవిడ్ వినీల్, సిటీ మిషన్ మేనేజర్ డి చిన కొండయ్య, సీఓలు రమణమ్మ, రాజేశ్వరి, రూపాలక్ష్మి, మరియమ్మ, రవీందర్, సుబ్బారావు, మాధవి, సుజారాణి, మైమున్నిసా తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయునికి, మండల విద్యాశాఖాధికారికి ఘన సన్మానం



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, సెప్టెంబర్ 12)

మండలంలోని మూలగుంటపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు , మండల విద్యాశాఖాధికారిగా విధులు నిర్వర్తిస్తున్న కత్తి శ్రీనివాసులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా సెప్టెంబర్ 5వ తేదీన జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయులందరు మూలగుంటపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వారిని ఈ రోజు అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు కత్తి శ్రీనివాసులు సేవలను కొనియాడుతూ వారి సేవలకు గుర్తింపుగా అవార్డు అందుకోవడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ 2 ఆవుల శ్రీనివాసులు, జడ్.పి.హెచ్.ఎస్.పాకల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ ,వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు అర్రిబోయిన రాంబాబు, అంబటి బ్రహ్మయ్య, సుధాకర్‌రెడ్డి, కొల్లూరి వెంకయ్య, పనపాకల శ్రీను, మాలేపాటి ప్రభాకరరెడ్డి, బీసాబత్తిన శ్రీనివాసులు, బి పూర్ణచంద్రరావు, శీలం ప్రసాదరావు, జలకం ప్రభాకర్, పలువురు ఉపాధ్యాయులు, ఎంఆర్‌సి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు గా ఉన్న మమ్ములను పర్మినెంట్ చేయాలి

## 115 జీవోని వెంటనే రద్దు చేయాలి

## ప్రభుత్వ ప్రధాన వైద్యశాల సర్వజన చిన్నపిల్లల ఆసుపత్రి ముందు నిరసన

## నాలుగో రోజుకు చేరుకున్న నిరసన కార్యక్రమం




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 12)

కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులుగా పనిచేస్తున్న మమ్ములను శాశ్వత ప్రాతిపదిపై పర్మినెంట్ చేయాలని నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలలోని కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు నిరసన కార్యక్రమం చేపట్టారు. గత సోమవారం నుంచి చేస్తున్న ఈ నిరసన గురువారం నాలుగో రోజుకు చేరుకుంది. ఆసుపత్రిలోని ప్లకార్డులు పట్టుకొని ర్యాలీ మాదిరిగా వెళ్లి చిన్నపిల్లల సర్వజన ఆసుపత్రి ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తాము కాంట్రాక్టు పద్ధతి పై స్టాఫ్ నర్సులుగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. కాంట్రాక్టు పద్ధతి పైన వచ్చే జీతాలు చాలక తాము అనేక ఆర్థిక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నామని వారు వాపోయారు. ఇదేవిధంగా కొనసాగితే భవిష్యత్తులో తన జీవితాలు అయోమయమై సర్వీసును కోల్పోవాల్సి వస్తుందని వారు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము తమకు విరుద్ధంగా ఉన్న 115 జీవోను రద్దుచేసి తమను శాశ్వత ప్రాతిపైన పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి వేణు (ప్రెసిడెంట్), ఏం శరత్ బాబు, లీనాకుమారి, రూత్ గ్రేస్, మేరీ మాధురితో పాటు కాంట్రాక్టు నర్సులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మహోత్సవాలు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 12)



మండల కేంద్రమైన ఉలవపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పోషణ మహోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ టి. అరుణ గర్భవతులకు శ్రీమంతాలు నిర్వహించి గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారం గురించి వివరించారు. పిల్లలకు ఏడో నెల నుండి ఎటువంటి ఆహార పదార్థాలు తీసుకోవాలో వివరించారు. స్థానిక ఆహార పదార్థాల ద్వారా కాంప్లిమెంటరీ ఫుడ్ వంటకాలను వండడం పై ప్రదర్శనను నిర్వహించారు. అన్ని సెంట్రల్ నందు పౌష్టికాహార మహోత్సవాల షెడ్యూలు ప్రకారం నిర్వహించాలని అంగన్వాడీ కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపివో టి. అరుణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఉలవపాడు ప్రాజెక్టు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయండి

- పిసిసి చీఫ్ షర్మిలారెడ్డితో సమావేశమైన డిసిసి అధ్యక్షుడు షేక్ సైదా
- పార్టీ సంస్థాగత నిర్మాణం పై, జిల్లాలో నెలకొన్న సమస్యలపై సుదీర్ఘ చర్చ





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 12)**
ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి తో విజయవాడలోని ఆంధ్ర రత్న భవన్లో సమావేశమై జిల్లాకు సంబంధించిన పలు అంశాలకు సంబంధించి చర్చించినట్లు ప్రకాశం జిల్లా నూతన అధ్యక్షులు నియమింపబడిన షేక్ సైదా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆమె దిశ నిర్దేశం చేసారని, అలాగే జిల్లాలో పార్టీ సంస్థాగత నిర్మాణం పై దృష్టి సారించాలని ఆమె ఆదేశించినట్లు తెలిపారు. జిల్లాలో నెలకొన్న సమస్యలపై చర్చ జరిగినట్లు ఆయన తెలిపారు, ప్రధానంగా వెలుగొండ ప్రాజెక్టు సత్వర నిర్మాణం పూర్తి, మూతబడిన జిల్లా పాలపొడి కేంద్ర తిరిగి తెరిపించటం, అలాగే మార్కాపూరం కేంద్రంగా పశ్చిమ ప్రకాశం జిల్లా ఏర్పాటు చేయడం, జిల్లాలో తాగునీరు సాగునీరు సమస్యలు కనిగిరి , దొనకొండ,ఇండస్ట్రియల్ కారిడార్, దొనకొండ ఎయిరో డ్రం అభివృద్ధి తదితర సమస్యలపై చర్చించినట్లు అవసరమైతే త్వరలోనే ఉద్యమాన్ని కొనసాగించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతిష్టాత్మకమైన ఒంగోలు డిసిసి నూతన అధ్యక్షుడిగా మొట్టమొదటిసారిగా మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన తనను ఎంపిక చేసినందుకు షర్మిల రెడ్డి గారికి పూల బొకే ఇచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు ఆమె చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సంతనాతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పాలపర్తి విజేష్ రాజ్ , యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కైపు వెంకటకృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోరంట్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి విప్లవ జోహార్లు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 12)**
సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి (72) ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతూ ఢిల్లీ ఎయిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ గురువారం మరణించారు. వారి మరణం సిపిఎం పార్టీకే కాకుండా, భారత వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని మండల పార్టీ కార్యదర్శి జివిబి కుమార్ అన్నారు. సర్వ సమస్యలకు కారణమైన దోపిడీ వ్యవస్థను అంతమొందించి, శ్రామిక వర్గ రాజ్య స్థాపనకు సమసమాజ నిర్మాణానికి ఆయన జీవితాంతం కృషి చేశారని అన్నారు. ఆయన మరణానికి చింతిస్తూ సిపిఎం ఉలవపాడు మండల కమిటీ విప్లవ జోహార్లు అర్పిస్తుందని ఆయన ప్రకటించారు.

## సబ్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్టీవో టివిఎన్ లక్ష్మి



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 12)**
కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి పూజను గురువారం నూతనంగా ఆర్టీవోగా బాధ్యతలు చేపట్టిన టీవీఎన్ లక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ షేక్ మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

## వైయస్ జగన్మోహన్‌రెడ్డితో నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి భేటీ



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 12)**
వైసీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వైసీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం పై పలు అంశాల గురించి చర్చించారు.

## ఎస్పీ కారుకు ప్రమాదం




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 12)**
నెల్లూరు జిల్లాలో తిరుపతి జిల్లాకు చెందిన నాన్ క్యాడర్ ఎస్పీ కారుకు ప్రమాదం గురువారం ఉదయం జరిగింది. వివరాల్లోకి వెళితే తిరుపతి జిల్లా కళ్యాణి డాం వద్ద ఉన్న పోలీసు ట్రైనింగ్ కళాశాలలో నాన్ క్యాడర్ ఎస్పీగా పనిచేస్తున్నాడు. ఆయన కారు విజయవాడ నుండి తిరుపతికి వస్తున్న గా మనుబోలు మండలం కొండూరు సత్రం వద్ద హైవేపై లారీ ఢీకొంది. కారులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఎవరికి ఎలాంటి గాయాలు లేవు. మనుబోలు ఎస్ఐ రాకేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వైసీపీ కార్పొరేటర్ గురవయ్య టీడీపీలో చేరిక

పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే దామచర్ల



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 12)**
ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు సమక్షంలో 49వ డివిజన్ వైసీపీ కార్పొరేటర్ అంగిరేకుల గురవయ్య తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోడం జరిగినది. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ ఒంగోలు నగర అభివృద్ధి కోసం పార్టీలోకి రావడం సంతోషం, పార్టీ కోసం కష్టపడ్డ వారికి ఇబ్బంది లేకుండా అందరిని కలుపుకొని వెళ్తాను అన్ని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, కార్పొరేటర్లు రమణయ్య, తిప్పరపల్లి రవితేజ, వేమూరి మాలాద్రి,శాండిల్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టేందుకే జాబ్ మేళ

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 12)**
ఎన్నికల సమయంలో తాను, తన భర్త, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకే జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. ఆమె గురువారం కోవూరు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో కోవూరు నియోజకవర్గంలో తన వెంట నడిచిన కార్యకర్తలకు. అదేవిధంగా తన భర్త వేమిరెడ్డి. ప్రభాకర్ రెడ్డి వెంట నడిచిన కార్యకర్తలను ఆదుకునేందుకే ఈ జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ జాబ్ మేళా ఈ నెల 14వ తారీఖున గొలగమూడికి పోయే దారిలో ఉన్న పి పి ఆర్ కన్వెన్షన్ సెంటర్ నందు జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో తను గెలిస్తే కోవూరు ఇండస్ట్రియల్ హబ్ గా తయారు చేస్తానని ఆరోజు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ఈ జాబ్ మేళాన అని కోవూరు నిరుద్యోగ యువత అంతా జాబ్‌మేళాను హాజరై సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. తాను ఎన్నికల్లో గెలిచి వంద రోజులు కావడంతో ఇచ్చిన మాట ప్రకారం జాబ్ మేళా ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ జాబ్ మేళాలో 32 ప్రముఖ కంపెనీలు పాల్గొంటారని ఆమె తెలిపారు. నిరుద్యోగులైన టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఫార్మసీ తదితర ఉన్నత చదువులు చదువుకున్న వారంతా ఈ జాబ్ మేళాకు రావలసిందిగా ఆమె పిలుపునిచ్చారు. ఈ జాబ్ మేళాకు దేశవ్యాప్తంగా ప్రముఖ కంపెనీలు ఉన్న చెన్నై, బెంగళూరు, తిరుపతి తదితర నగరాల నుంచి హాజరవుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఉద్యోగం పొందిన వారు ప్రతి ఒక్కరు సంవత్సరానికి 5 లక్షల రూపాయలు వరకు వచ్చే అవకాశం కచ్చితంగా ఉందన్నారు. విలేకరుల సమావేశంలో కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్వేత ఐలమ్మ నియామకం హర్షణీయం



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 12)**
తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా చాకలి ఐలమ్మ వారసురాలైన శ్వేత ఐలమ్మను సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం హర్షణీయం అని రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు దేవలూటి శంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కోఠి మహిళా యూనివర్సిటీకి తెలంగాణ తల్లి వీరనారి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పేరు పెట్టడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో ఇంకా ఉన్నతమైన స్థానంలో శ్వేత ఐలమ్మ ఉండాలి అని ఆకాంక్షించారు. ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## ఎస్సీ వర్గీకరణను క్రిమిలేయర్ విధానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం

మాల ఉద్యోగుల సంఘం నాయకులు అశోక్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 12)**
ఎస్సీ వర్గీకరణను క్రిమిలేయర్ విధానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని మాల ఉద్యోగుల సంఘం నాయకులు అశోక్ అన్నారు. ఒంగోలు నగరంలోని ఎంసీఏ భవన్లో జరిగిన మీడియా సమావేశంలో ఈనెల 14వ తేదీన జరగనున్న మాల ఉద్యోగుల సమ్మేళన కార్యక్రమం కరపత్రం ఆవిష్కరణ చేసి వివరాలను వెల్లడించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ మధువాద ధోరణితో సుప్రీంకోర్టు ఎస్సీ ఉద్యోగం తీర్పును ఇవ్వటం జరిగిందని దానిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పులో ఆయా రాష్ట్రాలను వర్గీకరణ చేసుకోవచ్చని విచారణ తీర్పునిచ్చి మాల, మాదిగల మధ్య చిచ్చు పెట్టిందని మండిపడ్డారు. మందకృష్ణ మాదిగ తాత్కాలిక ఉపశమనం పొందినప్పటికీ అంతిమంగా మాలల విజయమని ధీమా వ్యక్తం చేశారు,వర్గీకరణ వ్యతిరేకంగా జరుగుతున్న మాల ఉద్యోగుల సమావేశానికి మాల ఉద్యోగులు , సంఘం నేతలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాల ఉద్యోగుల సంఘం నాయకులు గోపీనాథ్, దళిత సంఘ నేతలు కే శాంతారావు తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com